



నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 23-5-2025 పేజీలు: 20


# నగరంలో కరోనా కలకలం



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** విశాఖ నగరంలో గురువారం కరోనా కేసు నమోదు అయింది. నగరంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కరోనా లక్షణాలు ఉండటంతో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో ఆమెకు కరోనా సోకి నట్టుగా నిర్ధారణ కావడంతో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని ఆరోగ్యశాఖ అధికారులు తెలియజేశారు. కరోనా విషయంలో ప్రజలందరూ పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు . ప్రస్తుతం సీజన్ మారడంతో జలుబు, దగ్గు, జ్వరాల నేపథ్యంలో ఇది సర్వసాధారణమే అని వైద్యాధికారులు చెప్పారు.

# సీసీటీవీల ఏర్పాటులో దేశంలోనే విశాఖ నెం.1



## సెక్యూరిటీ పెంపుపై పోలీసుల దృష్టి

**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)**

నిఘా వ్యవస్థలో విశాఖ నగరం దేశంలోనే అత్యంత పటిష్టమైనదిగా తేలింది. దేశవ్యాప్తంగా అత్యధికంగా సీసీటీవీలు ఏర్పాటు చేసిన తొలి నగరంగా విశాఖపట్నం రికార్డును సొంతం చేసుకుంది. గడిచిన పది నెలల్లో 13,000 కిపైగా కొత్త కెమెరాలను ఏర్పాటు చేసి సెక్యూరిటీ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ నిఘా వ్యవస్థ కలగలిసిన ఈ మౌలిక వనరులు నగర భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణకు కీలకంగా మారాయి. 2019 నుంచి 2024 జూన్ 30 వరకు 57,526 ప్రైవేట్ కెమెరాలు అమర్చగా, 2024 జూలై 1 తర్వాత మరో 12,265 ప్రైవేట్ కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు 1,394 కెమెరాలు అమర్చారు. ఈ ఏడాది 468 ప్రభుత్వ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇందులో 93 కెమెరాలు పనిచేయడం లేదని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా బీచ్ రోడ్, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద చెట్లతో ఈ కెమెరాలు కప్పబడటం, కొన్ని కెమెరాలు ధ్వంసమవడం వల్ల నిఘా పర్యవేక్షణకు అంతరాయం ఏర్పడుతోందని పోలీసు అధికారులు తెలియజేశారు.

### డ్రోన్ల వినియోగాన్ని పెంచాలని నిర్ణయం

సీసీటీవీలతో పాటు డ్రోన్ల వినియోగాన్ని కూడా పోలీసులు విస్తరిస్తున్నారు. ప్రస్తుతం7 డ్రోన్లను వినియోగంలోకి తీసుకువచ్చారు. త్వరలో మరో 50 డ్రోన్లు కొనుగోలు చేస్తామని అధికారులు వెల్లడించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు రెండు డ్రోన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం అని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఇప్పటికే 30%-%40 మంది అధికారులు డ్రోన్ ఆపరేషన్లో శిక్షణ పొందుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘనల నిర్ధారణకు డ్రోన్లు మోహరించబోతున్నట్లు వెల్లడించారు.

### సీసీటీవీలపై హైకోర్టు ఆదేశం

ఇక రాష్ట్ర స్థాయిలో, అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు పూర్తిస్థాయిలో పనిచేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. 2015 సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలుచేయడంలో లోపాలున్నాయని ప్రజాప్రయోజన వ్యాజ్యంలో పేర్కొనడంతో ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. డీజీపీ ఈ ఏడాది జూన్ 17 లోపు సమగ్ర నివేదిక సమర్పించాల్సిందిగా న్యాయమూర్తులు ఆర్. రఘునందన్ రావు, మన్మథ రావుల డివిజన్ బెంచ్ ఆదేశించింది. దీంతో సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

# గిరిజన మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

## ఐటీడీఏ ఇంచార్జి పీవో & జేసీ అభిషేక్ గౌడ





**పాడేరు, మే 22, మేజర్ న్యూస్:** గిరిజన మహిళలు వన్ ధన్ వికాస కేంద్రాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఐటిడిఏ ఇంచార్జి పి. ఓ. జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ పేర్కొన్నారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో 11 మండలాలల 106 విడివికె సభ్యులకు గురువారం నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు విడివికి ఉత్పత్తుల ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, ఇ - కామర్స్ రంగాలలో శిక్షణ అందిస్తామన్నారు. ఉత్పత్తి కేంద్రాలకు అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఇ-కామర్స్లో గిరిజన ఉత్పత్తులను (తరువాయి 2వ పేజీలో)

# విశాఖ మెట్రోకు ముహూర్తం ఫిక్స్



- అక్టోబర్ 1 నుంచి పనులు ప్రారంభం?
- మూడేళ్లలో ప్రాజెక్టు పూర్తికి ప్రణాళికలు
- తొలి దశలో 46.23 కి.మీ. నిర్మాణం
- మూడు ప్రధాన కారిడార్లుగా విభజన
- రెండో దశలో నాలుగో కారిడార్ నిర్మాణం
- రూ.11,498 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు
- ప్లాన్లు, టెండర్, పర్యవేక్షణ, ప్రాజెక్టు పూర్తికి కన్సల్టెంట్‌కు టెండర్లు

**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

విశాఖ మెట్రో రైలు త్వరలోనే పట్టాలెక్కనుంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసింది. అక్టోబర్ 1వ తేదీ నుంచి మెట్రో ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. తొలి దశలో మూడు కారిడార్లలో 46.23 కిలోమీటర్ల పొడవుతో 42 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. రెండో దశలో నాలుగో కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

### డబుల్ డెక్కర్ విధానంలో..

నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణంలో డబుల్ డెక్కర్ విధానాన్ని అమలు చేయనున్నారు. హైవే ఉన్న చోట్ల ఈ విధానంలోనే నిర్మాణం చేపట్టనున్నారు ఇక్కడ కింద రోడ్డు, దానిపైన ఫ్లైఓవర్, ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేలా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు. రూ.11,498 కోట్ల అంచనా వ్యయంతో మూడు కారిడార్లలో 46.23 కిలో మీటర్ల మేర ఉండే మెట్రోకు 42 స్టేషన్లు ఉండనున్నాయి. ఇందుకు సంబంధించిన డీపీఆర్‌కు ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు నిధుల సమీకరణపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2017 పాలసీ ప్రకారం (తరువాయి 2వ పేజీలో)

# రేషన్ వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది: ధర్మాన కృష్ణదాస్



**పోలాకి, 23 మే, మేజర్ న్యూస్:** పేదల ఇళ్లకు నాణ్యమైన రేషన్ బియ్యం అందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఎండియు - మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వ్యవస్థను కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రద్దు చేసిన తీర్మానం తీవ్రంగా ఖండించదగినది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ,ఈ యూనిట్ల ద్వారా వృద్ధులు, వికలాంగులు, పనిలో బిజీగా ఉండే నిరుపేద కుటుంబాలకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా జరిగింది. వేలాది మంది (తరువాయి 2వ పేజీలో)

## ఎమ్మెల్యే గంటా చొరవతో ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం

### కొండప్ప చెరువు దుర్గంధానికి చెక్



**విశాఖపట్నం, మే 22, మేజర్ న్యూస్:** సంగివలస బ్రిడ్జి అండర్ పాస్ వే దగ్గర వర్షపు నీరు నిలిచిపోతున్న సుదీర్ఘ కాల సమస్యకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో ఎట్టకేలకు పరిష్కారం లభించింది. కొండప్ప చెరువులోకి కలుషిత నీరు చేరడంతో ఇటీవల అందులో చేపలు మరణించి ఆ ప్రాంతమంతా దుర్గంధంతో నిండిపోయిన విషయం విదితమే. దీనికి తోడు సమీప నివాసాల నుంచి మురుగు నీరు కూడా వచ్చి చేరేది. స్థానిక వ్యర్థాలతో చెరువు స్వరూపం మారిపోయింది. మరోవైపు వర్షం పడితే సంగివలస నేషనల్ హైవే అండర్ పాస్ రోడ్డుపై మోకాలి లోతు నీరు నిలిచిపోయేది. దీంతో ద్విచక్ర వాహనాలు, కార్లు సహా భారీ వాహనాలు సైతం రాకపోకలకు అంతరాయం కలిగేది. ఒక్కోసారి గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయేది. సమస్య తీవ్రత దృష్ట్యా ఎమ్మెల్యే పలు మార్లు ఈ ప్రాంతాన్ని సందర్శించారు. యుద్ధ ప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు లేఖ కూడా రాశారు. అండర్ పాస్ దగ్గరకు చేరుతున్న నీరు వెళ్లడానికి అవుట్ లేకపోవడం.. రోడ్డు కంటే చెరువు ఎత్తులో ఉండడం.. చెరువు నిండినప్పుడు ఆ నీరు పోయే మార్గం లేకపోవడం.. ప్రధాన కారణాలుగా గుర్తించారు. కలుషిత నీటి వల్ల రోగాలు ప్రబలకుండా ఉండడానికి చెరువులో మొత్తం నీటిని డ్రెయిన్ చేయాలని, చెరువులోకి చేరే వర్షపు నీరు బయటకు వెళ్లేలా అవుట్ లెట్ నిర్మించాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. దీంతో రెండు వారాలు శ్రమించి నీటిని డ్రెయిన్ చేసి.. అవుట్ లెట్ ఏర్పాటు చేయడం సహా అవసరమైన మరమ్మత్తులు జరిపారు. అండర్ పాస్ వే రోడ్డుపైకి చేరిన నీరు చెరువులోకి చేరేలా.. చెరువు నిండిపోతే ఆ నీరు బయటకు ప్రవహించేలా చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు అండర్ పాస్ రోడ్డుపైకి చేరిన నీరు చెరువులోకి.. చెరువు నిండిపోయిన తర్వాత అదనపు నీరు ఎలాంటి ఆటంకం లేకుండా బయటకు ప్రవహించడంతో ఏళ్ల నాటి సమస్యకు తెరపడినట్టయ్యింది. వర్షాలు వచ్చినా వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చేసిన ఎమ్మెల్యే గంటాకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## డిప్యూటీ మేయర్ ఛాంబర్ ప్రారంభం



**విశాఖపట్నం, మే 22, మేజర్ న్యూస్:** జీవీఎంసీ కి ఇటీవల డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన దల్లి గోవిందరాజు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ కు అధికారులు కేటాయించిన ఛాంబర్ ను ఆయన ప్రారంభించి గురువారం ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా విశాఖ నగర మేయరు పీలా శ్రీనివాసరావు, విశాఖ దక్షిణ నియోజక వర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్ తో కలసి డిప్యూటీ మేయరు దల్లి గోవిందరాజుకు పుష్ప గుచ్చాన్ని అందించి అభినందనలు తెలిపి విశాఖ నగర అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తనను డిప్యూటీ మేయర్ గా ఎన్నుకున్నందుకు కూటమి ప్రభుత్వానికి, నగర మేయర్ కు, ప్రజా ప్రతినిధులకు, సహచర కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి కావలసిన మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతూ నగర అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి, కార్పోరేటర్లు ముమ్మన దేముడు, బెహరా భాస్కరరావు, కొయ్యా ప్రసాదరెడ్డి, మాజీ కార్పోరేటరు ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

## నాణ్యమైన తాగునీరు అందించాలి: మేయర్ పీలా



**విశాఖపట్నం, మే 22, మేజర్ న్యూస్:** విశాఖ లో గల నీటి రిజర్వాయర్లను నిత్యం సందర్శించి సంబంధిత నీటి పంప్ హౌస్ లను, నీటి నాణ్యతను తనిఖీలు నిర్వహిస్తూ శుద్ధి చేసిన తాగునీటిని ప్రజలకు అందించేలా నీటి సరఫరా విభాగం అధికారులు ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో ప్రజలకు అందించే తాగునీటిని ఎప్పటికప్పుడు వాటి నాణ్యతను నిత్యం పరీక్షలు నిర్వహించి సరఫరా చేయాలని ఆదేశించారు. జీవీఎంసీ కి తాగునీరు అందించే ప్రధాన వనరులైన ఏలేరు, తాటిపూడి, రైవాడ, గోస్తని, ముడసర్లోవ, మేఘాద్రి గెడ్డ, శారదా రివర్ నుండి నగర ప్రజలకు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఎంత నీరు సరఫరా అవుతుందని, వాటి నిర్వహణ ఖర్చు పై ఆరా తీశారు. నగరంలో ప్రజలకు నీరు సరఫరా చేసే పంపు హౌస్ లు, వాటర్ ట్యాంకులు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు ఎన్ని ఉన్నాయని, వాటి నిర్వహణకు సంబంధించిన విద్యుత్ బిల్లులు, ఎంతమంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిసున్నారని మొదలైన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. చాలామంది అధికారులు రిజర్వాయర్లను, పంపు హౌస్ లను తనిఖీలు నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల్లో అలసత్వం వహించరాదని, భాధ్యతతో అధికారులు ప్రతి రిజర్వాయర్లను, పంపు హౌస్ లను స్వయంగా ఎప్పటికప్పుడు సందర్శించాలని ఆదేశించారు. నీటి నాణ్యత పరీక్షలతో పాటు నీటి క్లీనింగ్ నకు ఎంత హేలం ఉపయోగిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్లను, పంపింగ్ హౌస్ లను ఆకస్మికంగా సందర్శిస్తానని మేయర్ అధికారులకు తెలిపారు. ముడసర్లోవ లోని ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, ల్యాండ్ బేస్ పై ఉన్న సోలార్ ప్లాంట్ వలన జీవీఎంసీ కి ఎంత విద్యుత్ ఆదావుతుందని ఆరా తీశారు. పలు ప్రభుత్వ సంస్థల నుండి జీవీఎంసీ కి చెల్లించవలసిన నీటి ఛార్జీలు 37 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని, ఆయా సంస్థలకు నోటీసులు ఇచ్చి వెంటనే బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టి జివిఎంసి ఆర్థిక పరిపుష్టికి కృషి చేయాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. పలువురు అధికారులు మేయర్ అడిగిన ప్రశ్నలకు సరైన సమాచారం అందించలేనందున, వారు నిర్వహిస్తున్న ప్రాజెక్టులపై అవగాహనారాహిత్యం కనిపిస్తుందని వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పూర్తి సమాచారం తో తర్వాత సమావేశానికి హాజరుకావాలని ఆదేశించారు. 24×7 నీటి సరఫరా పనులు చాలా వరకు పెండింగ్ లో వున్నాయని సంబంధిత కాంట్రాక్టర్ల తో మాట్లాడి నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు కె.శివప్రసాదరాజు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్ రవి, కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళీకృష్ణ, సుధాకర్, శ్రీనివాస్ ప్రసాద్, ఉపకార్య నిర్వహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ఇప్పలపోలమ్మ అమ్మవారి ప్రసాదం పంపిణీ




**పార్వతీపురం, మే 22, మేజర్ న్యూస్ :**శ్రీ శ్రీ శ్రీ ఇప్పలపోలమ్మ అమ్మవారి పండగ మరియు హనుమాన్ జయంతి సందర్భంగా తేదీ 22గురువారం నాడు శ్రీ శ్రీ శ్రీ ఇప్పలపోలమ్మ సమైఖ్య కమిటీ మరియు పార్వతీపురం జనసేనపార్టీ సీనియర్ నాయకులు చందక అనీల్, నెయ్యిగాపుల సురేష్ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధినేత "కొణిదెల పవన్ కళ్యాణ్" వెంట ఇప్పలపోలమ్మ తల్లి ఎల్లవేళల ఉండి ఆశీర్వాదాలు అందిస్తూ చల్లగా చూడాలని కోరుకుంటూ పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు చేయించి అనంతరం పార్టీ సీనియర్ నాయకులు గొర్లి చంటి, రాజన రాంబాబు, గుణాన నరేష్, రెడ్డి నాగరాజు, పోట్నూరు రేవంత్, బూరగాన సాయి, చందక పవన్, బార్నల పవన్, పడాల మోహన్, సిరిపురపు చైతన్య, లాడె వరుణ్ చేతులు మీదగా ప్రసాదం పంపిణీ చేశారు. భక్తులు, పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు అందరూ విచ్చేసి తల్లి ఆశీర్వాదం తీసుకొని అమ్మవారి ప్రసాదం అందుకొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## విశాఖ మెట్రోకు ముహూర్తం ఫిక్స్

100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్‌కత్తాలో 16 కి.మీ. మేర ప్రాజెక్టును పూర్తి చేశారు. ఇదే తరహాలో వివాఖలో కూడా మెట్రో ప్రాజెక్టు చేపట్టే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లింది.

### మూడు కారిడార్లలో నిర్మాణం

తొలి దశలో మూడు కారిడార్లలో మెట్రోను అందుబాటులోకి తీసుకురానున్నారు. కారిడార్-1ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మది జంక్షన్ (34.4 కిలో మీటర్లు) వరకు ఉంటుంది. వీటి మధ్య ప్రధాన స్టేషన్లుగా గాజువాక, ఎన్ఏడీ జంక్షన్, ఎయిర్‌పోర్ట్, ఎంవీపీ కాలనీ, ఎండాడ, మధురవాడ ఉండనున్నాయి. అలాగే కారిడార్-2లో గురుద్వారా-పాత పోస్టాఫీస్ (5.07 కిలో మీటర్లు) మధ్య రానుంది. వీటి మధ్య ద్వారకానగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, డాబాగార్డెన్స్, పూర్ణామార్కెట్ ప్రధాన స్టేషన్లు రానున్నాయి. కారిడార్-3 కింద తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేరు (6.75 కిలో మీటర్లు) మధ్య అభివృద్ధి చేయనున్నాయి. వీటి మధ్య ఆర్టీసీ కాంప్లెక్స్, సిరిపురం, ఆంధ్రా యూనివర్సిటీ, ఆర్కే బీచ్ స్టేషన్లు రానున్నాయి. రెండో దశలో కారిడార్-4 కింద కొమ్మాది నుంచి ప్రారంభమై మారికవలస, గంభీరం, తగరపువలస, భోగాపురం వరకు (8 కిలోమీటర్లు) అభివృద్ధి చేయనున్నారు. విశాఖపట్నం మెట్రోను పూర్తిగా పర్యావరణ అనుకూలంగా ఉండేలా అభివృద్ధి చేస్తున్నారు. అధికంగా సౌరశక్తిని ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. స్టేషన్లు, డిపోలు, సర్వీస్ భవనాలు, పార్కింగ్ షెల్టర్లపై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.

### జూన్ 9న కన్సల్టెంట్ టెండర్లు ఓపెన్

విశాఖ మెట్రో ప్రాజెక్టు ప్లానింగ్, డిజైన్, ప్రాజెక్టు నిర్వహణ, పూర్తి వరకు అన్నింటినీ పర్యవేక్షించేందుకు కన్సల్టెంట్ నియామకానికి చర్యలు చేపట్టారు. ఇప్పటికే దీనికి సంబంధించి టెండర్లు ఆహ్వానించారు. జూన్ 9వ తేదీన టెండర్లను ఓపెన్ చేయనున్నారు. అనంతరం అర్హత ఉన్న సంస్థ మెట్రో బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ కన్సల్టెంట్ సంస్థకు రూ.224 కోట్లు కేటాయించారు. దీని నియామకం పూర్తయిన వెంటనే ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించాలని అధికారులు భావిస్తున్నారు. వాస్తవానికి ఈ మెట్రో ప్రాజెక్టు పూర్తి నాలుగేళ్ల సమయం పట్టనుంది. కానీ మూడేళ్లలో ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆ దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## నిర్వీర్యం చేస్తుంది: ధర్మాన కృష్ణదాస్

లబ్ధిదారులు మైలేజ్ ఖర్చు లేకుండా, క్యూల్లో నిలబడాల్సిన అవసరం లేకుండా నాణ్యమైన రేషన్‌ను పొందే అవకాశాన్ని కోల్పోతున్నారు అని అన్నారు. ఇది మానవీయతను పక్కన పెట్టిన, పేదలపై నిర్లక్ష్యంగా తీసుకున్న చర్యగా మేము భావిస్తున్నాం. ప్రజలకు నేరుగా మేలు చేసిన కార్యక్రమాన్ని రాజకీయ కక్షలు పెట్టుకుని రద్దు చేయడం అనైతికం. ఇది పేదల ఆకలి మీద రాజకీయం చేసినట్లే అని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మేము ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని పేదల హక్కులను కాపాడేందుకు, వారి న్యాయమైన రేషన్ హక్కు పునరుద్ధరించేందుకు అన్ని మాధ్యమాల్లో పోరాడతాము అని ధర్మాన కృష్ణ దాస్ అన్నారు.

## వ్యాపారవేత్తలుగా ఎదగాలి

విక్రయించాలని చెప్పారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకి ఉందన్నారు. గిరిజన ఉత్పత్తులకు అదనపు విలువలను జోడిస్తే మంచి డిమాండ్ ఉంటుందని ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్నారు. ఆర్గానిక్ సర్టిఫికేష్ తీసుకుని వస్తే మార్కెట్ విస్తరణ పెరుగుతుందన్నారు. విడివికె ఉత్పత్తులను ట్రైఫెడు అనుసంధానం చేస్తా మన్నారు. అదే విధంగా గిరిజన ఉత్పత్తులను దేశ వ్యాప్తంగా విస్తరించాలని అన్నారు. విడివికె ఉత్పత్తులు, వాటి సమస్యలపై ఎపి ఎంలు నివేధికలు సమర్పిస్తే పరిష్కార చర్యలు చేపడతామని చెప్పారు. అడ్డాకులతో తయారు చేసిన ప్లేట్లు, కప్పుల తయారీ పై సభ్యులను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు సభలు, సమావేశాలకు చిరుధాన్యాలతో తయారు చేసిన బిస్కెట్లును సరఫరా చేయాలని సూచించారు. డి ఆర్ డి ఏ పి. డి. వి.మురళి మాట్లాడుతూ కాఫీ, అడ్డాకులు, చింతపండు, చీపుర్లు తయారీ, చిరుధాన్యాలతో తయారు చేస్తున్న బిస్కెట్లను విడివికెల ద్వారా అదనపు విలువలను జోడించి విక్రయించడం జరుగుతోందన్నారు. 106 విడివికేల నుండి గిరిజన ఉత్పత్తులు చేయడం జరుగుతోందన్నారు. విడివికె సభ్యులు ఇంకా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై నివేధికలు అందిస్తే సమకూరుస్తామన్నారు. ఐటిడిఏ ద్వారా విడివికెలకు ఉచితంగా యంత్ర పరికాలు సరఫరా చేసి సభ్యులకు యంత్ర పరికాల వినియోగం ఉత్పత్తులపై శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. విడివికెలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 11 మండలాల ఎ పి ఎం లు వి. ఎన్. ప్రసాద్, చిన్నారావు, ఏరియా కో ఆర్డినేటర్లు, 106 విడివికెల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## టిడిపి కంచుకోట-కష్టపడిన ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుంది

: మినీ మహానాడులో హోం మంత్రి అనిత

- పాయకరావుపేట నియోజకవర్గంలో భారీగా ఉద్యోగావకాశాలు



**నక్కపల్లి, మే 22, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట టిడిపి కంచుకోట అనీ,కష్టపడిన ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుంద నీ హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలో మినీ మహానాడు లోహోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఈ మహానాడు జరిగింది.అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక ఎమ్మెల్యేలు, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ జెండాను ఆవిష్కరించిన మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, ఇతర నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మినీ మహానాడులో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి.ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు నాకు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాలలో పాయకరావుపేటలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండూ సమాంతరంగా నడుస్తున్నాయి అని తెలిపారు. బల్క్ డ్రగ్ పార్క్, స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.పాయకరావుపేట అంటే తెలుగుదేశం పార్టీ కంచుకోట అని చెప్పారు.కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరగాల్సిందే అంటూ పార్టీ పట్ల నిబద్ధతను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారిని చూసి ప్రతి నాయకుడు ఎంతో నేర్చుకోవాలి అంటూ అభినందించారు. జగన్ మోహన్ రెడ్డి మీద విమర్శలు చేస్తూ,రాష్ట్ర ప్రజలు జగన్ వస్తే రాష్ట్రం అయోమయానికి లోనవుతుందని స్పష్టంగా చెప్పారు. ప్రజలు ఇటీవల చూపిన 'సినిమా' ఆయనకు బుద్ధి చెప్పే విధంగా ఉంది అని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఉత్తమ సేవలందించిన నాయకులను,కార్యకర్తలను సన్మానించారు. తెలుగు దేశం పార్టీ జిల్లా నాయకులు ,మాజీ ఎమ్మెల్యాలు,సుమారు పది వేల మంది టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పూడిమడక గంటలమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, మే 22, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో పూడుమడక గ్రామంలో.శ్రీశ్రీశ్రీ గంటాలమ్మ తల్లి అమ్మవారి.దర్శించుకున్న ఎలమంచిలి నియోజకవర్గం..ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆలయ కమిటీ వారు ఆహ్వానించి..దర్శించుకుని వేద పండితులతో ఆశీర్వాదం స్వీకరించిన అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు....ప్రసాదాన్ని స్వీకరించారు... ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు యువకులు.. జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు..

## ఎలమంచిలి కంచుకోటలో పూర్వ వైభవం రావాలి

- మంత్రులు రవీంద్ర, అనిత



**మునగపాక, మే 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో మినీ మహానాడు పాయకరావుపేట నియోజకవర్గం, ఎస్ రాయవరం మండలం లో జరిగిన మినీ మహానాడు కార్యక్రమం లో నూతనం గా ఎన్నికయన మండల టిడిపి ప్రెసిడెంట్ పెంటకోట విజయ్ ను ఇంచార్జ మినిస్టర్ కొల్లు రవీంద్ర, సమక్షంలో హోం మినిస్టర్ వంగలపూడి అనిత గౌరవం గా విజయ్ నుకండువా వేసి శుభాకాంక్షలు తెలిపారు. కొల్లు రవీంద్ర పార్టీ ని బలోపేతం చేయమని ఆదేశాలు ఇచ్చారు, ఎలమంచిలి నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకురావాలని, గెలుపే ధ్యేయంగా పనిచేయాలని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు ఈ కార్యక్రమం లోరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, రాష్ట్రగవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,జిల్లా మహిళా అధ్యక్షులుఆడారి మంజు, మండల టిడిపి నాయకులు దాడి శివ, మల్లవరహ నరసింగరావు, సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, పల్లి రాజు, ఆడారి జానకి. మాలతి, ఉల్లింగల సంతోష్, శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన స్పీకర్ కుటుంబ సభ్యులు



**నర్సీపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ 20వ వార్డు కృష్ణాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పద్మావతి కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహి తులు స్పీకర్ దంపతులను పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ఈ పూజా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ , కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ, "తెలుగు ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజల కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలి అని ఆకాంక్షించారు.

# మే 21 నుంచి జూన్ 21 వరకు జిల్లాలో యోగాంధ్రా కార్యక్రమాలు

## - ప్రజలందరూ భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, మే 22, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు గ్రామ, వార్డు, మండలం, జిల్లా కేంద్రంలో ప్రతి రోజు యోగాంధ్రా-2025 కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కాలెక్టరేట్ మినీ మీటింగ్ హాలు నుండి యోగాంధ్ర 2025మాసోత్సవాల నిర్వహణపై అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర 2025పై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ముందస్తు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు .జూన్ 16న ఫ్యామిలీ యోగా, 17న సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక యోగా, 18, 19వ తేదీల్లో ప్రత్యేక పోటీలు నిర్వహించాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమించాలన్నారు. ప్రత్యేకించి మండల స్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాలు, ఉపాధి హామీ కూలీలు, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఎస్ హెచ్ జీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు మొదలైన శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు.జిల్లాలో పర్యాటక ప్రాంతాలైన 4 నియోజకవర్గల్లో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమలను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ నెల 27 న పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలంపాలెం పర్యాటక ప్రాంతంలో, జూన్ 2 న నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం కె డి పేట ఎ ఎస్ ఆర్ పార్క్ వద్ద, జూన్ 9 న యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం ధనదిబ్బలో బుద్ధిష్ ప్రాంతం వద్ద, జూన్ 15 న పాయకరావుపేట నియోజకవర్గం ఎస్ రాయవరం మండలం రేవుపోలవరం బీచ్ ల వద్ద జరిగే యోగాంధ్ర కార్యక్రమనికి 1000 హాజరు అయ్యే విదంగా తగు ఏర్పాట్లు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన 3 నియోజకవర్గ ల్లో జూన్ 10 న ఉపాధి కూలీలతో మాడుగుల నియోజకవర్గం దేవరపల్లి మండలం రాయవాడ రిజైర్వాయిర్ వద్ద 1000 ఉపాధి హామీ కూలీలతో, జూన్ 18 న మాడుగుల నియోజకవర్గం చోడవరం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృంద ల 1000 మంది మహిళలతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమే తెలిపారు. జిల్లాలో మెదటగా ఈ నెల 26 న పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించే యోగంద్రా కార్యక్రమానికి 1000 మందికి తగ్గకుండా ఏర్పాట్లు చేసుకోవాలని పోలీస్ అధికారు లనూ ఆదేశించారు.



ఉదయం 7 గంటలకే ప్రారంభించి ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ముగిసేలా తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జూన్ 12 న జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని అచ్చుతాపురం పారిశ్రామిక వాడలో 20 వేల మంది కార్మికులతో కార్యక్రమన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 21 నుంచి మే 27వ తేదీ వరకు తొలి వారం రోజులు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా క్యాంపెయిన్ ప్రారంభోత్సవంతో పాటు మే 24 నుంచి 25 వ తేదీ వరకు రెండు రోజులు పాటు జిల్లా కేంద్రంలో యోగాపై శిక్షణ పొందిన వారితో మాస్టర్ ట్రైనీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. నెల రోజుల పాటు గ్రామ, వార్డు, మండల, జిల్లాస్థాయిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర వర్గాల వారు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు యోగా మంత్ లో భాగంగా శిక్షణలు, ప్రత్యేక యోగాలు.. నిర్వహించి, స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో డి ఆర్ ఓ వై సత్యన్నారాయణ రావు, ఎన్ ఎ ఓ బి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె మనో రమ, జిల్లా ఆయుష్ అధికారి కె లావణ్య, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, మూనిసిపల్ కమీషనర్లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి




**బొబ్బిలి, మే 22: మేజర్ న్యూస్:** అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ సందర్భంగా గురువారం స్థానిక సబ్ ట్రెజరీ అధికారి పివి పద్మనాభం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్ లు ఆధ్వర్యంలో సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద సిబ్బంది సీనియర్ సహాయకులు జి రామలక్ష్మి,టి విజయం,జి సూజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: రాజేష్ వర్మ




**విజయనగరం బ్యూరో , మే22, మేజర్ న్యూస్ :** విద్యల నగరమైన విజయనగరంలో ఉగ్ర కలకలం చాలా బాధాకరమైన విషయమని బిజెపి జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ అన్నారు ప్రజలు జాగృతితో జీవనం సాగించాలన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీరజ్ అనే వ్యక్తి ఉగ్ర కార్యక్రమాలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విజయనగరంలో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నారని, వారిపై పోలీసులు మరింత నిఘా పెంచాలన్నారు. ఓటర్ల జాబితాలో కూడా కొత్త పేర్లు ఉన్నాయన్నారు. పోలీసులు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంటుందన్నారు . ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా దేశం కోసం పనిచేయాలని అన్నారు . రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని మాట్లాడుతూ ప్రశాంతమైన జిల్లాల్లో ఎలాంటి సంఘటన జరగడం చాలా బాధకరమన్నారు. విజయనగరం సంస్కృతి కలలకు నిలయమని , ఇప్పుడు పరిస్థితులు దానికి వ్యతిరేక తయారయ్యాయని అవేదన వ్యక్తం చేశారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ సంబర లక్ష్మీనరసింహ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమంచి సుబ్బారావు, కోటగిరి నారాయణరావు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సామాజిక పింఛన్లు మంజూరు చేయాలి



**నెల్లిమర్ల, మే 22, మేజర్ న్యూస్:** అర్హులకు సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు, సిపిఎం మండల కార్యదర్శి కిలంపల్లి రామారావు డిమాండ్ చేశారు. ఈమేరకు నెల్లిమర్ల ఎంపీడీఓ సుదర్శనరావుకి గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎడాది గడుస్తున్నా అర్హులైన వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులందరికీ సామాజిక పింఛన్లు మంజూరు చేయకుంటే వామపక్షాలు ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



**బొబ్బిలి,మే 22: మేజర్ న్యూస్:** అప్పయ్యపేట రోడ్డు లో ప్రమాదకరంగా తయారైన విద్యుత్ స్థంబాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారని, ముఖ్యంగా వర్షాలు కురిసేటప్పుడు, గాలులు వీచేటప్పుడు గ్రామస్తులు, వాహనదారులు బిక్కు బిక్కుమంటున్నారని ఆ వార్డు మాజీ కౌన్సిలర్ ఏగిరెడ్డి శ్రీధర్ తెలిపారు.

## పశువులశాల కూలిపోయి పాడి పశువు మృతి



**రామభద్రపురం, మే 22: మేజర్ న్యూస్:** మేజర్ న్యూస్ ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు తోడు భీకర గాలులు,ఉరుములు,పిడుగుల దాటికి ఆరికతోట ఎస్సీ కాలనీలో గురువారం తెల్లవారు ఝామున పశువుల శాల కూలిపోయి కింద నున్న పాడి ఆవు మృతి చెందింది. పాలు అమ్ముకుని జీవనం సాగించే ఆ కుటుంబం జీవనాధారం కోల్పోయామని ఆవేదన చెందుతున్నారు. కడియాల విజయమ్మ కుటుంబంతో జీవిస్తూ ఇంటిపక్కనే పశువుల శాల వేసి అందులో 3 ఆవులను పెంచి పోషిస్తూ పాడి ఆదాయంతో కుటుంబ పోషణ చేస్తుంది. ఆకస్మికంగా వర్షాలకు ఇలా జరిగి ఆవు మృతి చెందడంతో కుటుంబం వీధిన పడిందని అప్పులు చేసి కొన్న ఆవు పాలిస్తూ మృతి చెందడంతో కుటుంబ పెద్దను కోల్పోయినట్లు దుఃఖిస్తున్న తీరు పలువురిని కంట తడి పెట్టించింది. ప్రభుత్వం ఈ పేద కుటుంబానికి ఆసరాగా నిలచి ప్రకృతి విపత్తుల సహాయ నిధి నుంచి సాయం అందించాలని పలువురు కోరుతున్నారు. తహసిల్దార్ సూచనల మేరకు విఆర్వో శైలజా, పశు వైద్యాధికారి సురేష్ కుమార్ పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. వీలైనంత త్వరగా ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం వచ్చేలా సిఫారసు చేస్తానని తహసిల్దార్ సులోచనారాణి హామీ ఇచ్చారు.




## ఎండీయు వ్యవస్థ ఎత్తివేత నిర్ణయంతో ప్రజల్లో ఆనందం

### జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు రామారావు



**రామభద్రపురం, మే 22, మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం మోసపూరిత విధానాల వలన అన్ని వర్గాల ప్రజలతోపాటు డీలర్లు కూడా తీవ్రంగా నష్టపోయారని జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చౌక్కాపు రామారావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రతీ ఇంటికి బియ్యం అందిస్తామని చెప్పిన ఆనాటి ప్రభుత్వం ప్రజలను తీవ్ర ఇబ్బంద ఎలకు గురిచేసిందని తెలిపారు. కొన్ని వందల కోట్లు ఖర్చుపెట్టి ఎండీయు వ్యవస్థను తెచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. ఈ ఎండీయు వ్యవస్థ వలన రేషన్ పక్కదారి పట్టడమే కాకుండా బ్లాక్ మార్కెట్కు కూడా బియ్యం తరలించి ఆనాటి ప్రభుత్వ పాలకులు దోచుకున్నారని ఆరోపించారు. ఈ దోచుకున్న బియ్యాన్ని కానినాడ పోర్టుకు తరలించారని తెలిపారు. అప్పటి అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఈ దారుణానికి ఒడిగట్టారని విమర్శించారు. అయితే ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డీలర్లపై నమ్మకం ఉంచి మళ్లీ డీలర్ల ద్వారా బియ్యం అమ్మకాలు చేపట్టడంపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం పెట్టినా డీలర్లు ప్రభుత్వానికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యాన్ని వమ్ము చేయమని హామి ఇచ్చారు. అలాగే డీలర్ల వ్యవస్థపై నమ్మకంఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్కు, అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కే.ఉమాశంకర్, మండల డీలర్ల సంఘ ం నాయకులు మీసాల రాజినాయుడు పాల్గొన్నారు.

## డిపోల వద్ద రేషన్ పంపిణీపై రేషన్ డీలర్లు హర్షం



**బొబ్బిలి,మే 22: మేజర్ న్యూస్:** డిపోల వద్ద రేషన్ సరుకులు పంపిణీ పై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై రేషన్ డిపో డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. బొబ్బిలి మండలం,డివిజన్ రేషన్ డీలర్లు అందరం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడి కూటమి ప్రభుత్వం పెద్దలు ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి వర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ కలసి తీసుకున్న నిర్ణయం పౌరసరఫరా శాఖ మాత్యులు శ్రీ నాదేండ్ల మనోహర్ రేషన్ డిపోలో డీలర్లుద్వారా జూన్ నెల నుంచే రేషన్ పంపిణి చెయ్యాలి అని ప్రకటించారు. రేషన్ డీలర్లు అందరం కూటమి ప్రభుత్వం పట్ల ఆనందం తెలియజేస్తూ ప్రభుత్య రధ సారధులకులి డివిజన్ ప్రెసిడెంట్లు,సెక్రెటరీలు గేదెల సత్యన్నారాయణ, తెంటు సూర్యనారాయణ, గొట్టపు కోటేశ్వరరావు డీలర్లు అందరు పాలాభిషేకం చేశారు.

## "రీ" సర్వేలో సమస్యలు పరిష్కరించండి: ఆర్డీఓ

**మొరకముడిదాం, మే 22: మేజర్ న్యూస్:** మండలంలో" రీ "సర్వే జరిగిన గ్రామాలలో సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని చీపురుపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి బి. ఆశయ్య మండల రెవెన్యూ అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం చీపురుపల్లి ఆర్డీవో బి. ఆశయ్య తహసిల్దార్ కార్యాలయం లో మండలంలోని అందరువి ఆర్ ఓ లు, విలేజ్ సర్వేర్లతోనూ,మరియు తహసిల్దార్ కార్యాలయం ఉద్యోగుల తో" రీ "సర్వే మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదిక వంటి అంశాలు పై చర్చించారు. పొరపటున ఎక్కడైనా "రీ" సర్వే వలన రైతులకు ఇబ్బందులు వస్తే వాటిని పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. మండలం లో ఇతర అన్ని రెవెన్యూ సమస్యలపై కూడా ఆర్డీఓ చర్చించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ఆజూ రఫీ జాన్, డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్ తో పాటు అందరు వి ఆర్ ఓ లు, గ్రామ సర్వేయర్లు,మరియు తహ సీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.




## సిర్పువాడ - కుంటిభద్ర రోడ్డు పూర్తయ్యేదెప్పుడు ?

- శంఖుస్థాపన జరిగి 60రోజులు కావస్తున్నవలనం లేని కాంట్రాక్టర్
- ఎమ్మెల్యే ఆదేశాలు అధికారులకు పట్టవా
- రోడ్డుకు ఇరువైపుల మట్టి తో బెర్మ్ లు వేసి కనిపించని కాంట్రాక్టర్





**కొత్తూరు, మే 22, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధి లో గల సిర్పువాడ -కుంటి భద్ర పంచాయతీ రోడ్డుకు ఒక చరిత్ర ఉంది. నలపై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల సీనియర్ నేత రోడ్డు పునర్నిర్మాణం చేయలేదని ఆగ్రహం తో పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్తులు ఆ నేత మద్దత్తు దార్లను ఓడించారు.అదే విధంగా తనకు గెలిపిస్తే రోడ్డు పనులకునిధులు మంజూరు చేస్తానని, వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి హామీ ఇచ్చి గెలిచిన తర్వాత రోడ్డుపట్ల అశ్రద్ధ చేయడం గ్రామం లోనికి రాకుండా మొదట్లో కుంటిభద్ర గ్రామస్తులు గ్రామం లోనికి రాకుండా అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఆమె హయాంలో ఐదు సంవత్సరాలు రోడ్డు పూర్తి కాలేదు. ఆ తర్వాత 2024 ఎన్నికల్లో తాను అధికారం లోనికి వచ్చిన వెంటనే రోడ్డు నిధులు మంజూరు కు కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే గోవిందరావు యన్ ఆర్ జి ఇ యస్ నిధులు నుండి రెండు కోట్ల రూపాయలుమంజూరు చేసి రోడ్డు పనులకు శంఖు స్థాపన చేసి మరో ఐదు రోజులలో అరవై రోజులు పూర్తి కావస్తోంది. అయినా సంభంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ లో కనీసం కదలికలు కన్పించడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. అరునెలలు లోగా రోడ్డు పూర్తయితే ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించవచ్చునని గ్రామస్తులు భావించారు. అందుకు విరుద్ధంగా కాంట్రాక్ట్ రోడ్డు కు ఇరువైపుల మట్టితో బెర్మలు వేసి పనులు నిలిపివేశారు. శంకుస్థాపన రోజున తాను ఎన్నికలలో ఇచ్చిన హామీ రెండు నెలల్లో పూర్తి చేయిస్తా నని, వేదిక పై నుండి కాంట్రాక్టర్ గ్రామస్తులకు పరిచయం చేస్తూ గ్రామస్తులకు ఎమ్మెల్యే అరచేతిలో వైకుంఠం చూపించారని గ్రామస్తుల నుండి విమర్శలు విన్పిస్తున్నాయి. కాంట్రాక్టర్ ను పరిచయం చేస్తున్నప్పుడే కొన్ని పరోక్షంగా అభ్యంతరాలు అప్పట్లో వ్యక్త మయ్యాయి.ఎమ్మెల్యే ఆదేశాలు కూడ అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ విషయం పై పంచాయతీ రాజ్ జె ఇ దుర్గాప్రసాదరావు తో ఫోన్ లో సంప్రదించగా కాంట్రాక్టర్ రోడ్డుకు బెర్మలు వేయడం జరిగిందని, కొంత మెటల్ డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ తో సంప్రదించి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. సిర్పువాడ సర్పంచ్ పోలీనాయుడు తో మాట్లాడగా కాంట్రాక్టర్ లో స్పందన లేదని ఫోన్ చేస్తే ఇదిగో ప్రారంభిష్టామని సమాధానం ఇస్తున్నారని తెలిపారు.

## జామియా మసీదును సందర్శించిన ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం టౌన్, మే 22, మేజర్‌న్యూస్:** నగరంలో ఉన్న జామియా మసీదు ను ఎమ్మెల్యే గొండు శంకర్ సందర్శించారు. ఇటీవల కాలంలో జామియా మసీదులో జరిగిన గంధపు చెట్ల దొంగతనాన్ని పరిశీలించారు. నిందితులు ఎంతటి వారైనా విపక్షిం చేది లేదని, దేవుడు మాన్యాన్ని దొంగతనం చేసిన దొంగల్ని వెంటనే పట్టుకోవాలని శ్రీకాకుళం డిఎస్పీ ని ఆదేశించారు. ప్రస్తుతం మసీదులో జరుగుతున్న పరిణామాలు పరిస్థితులలో ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ పాండ్రంగి శంకర్, నగర టిడిపి మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్ ప్రధానమంత్రి 15 సూత్రాల అమలు కమిటీ పూర్వపు సభ్యులు బహదూర్ భాష టిడిపి మైనార్టీ నాయకులు ఎండి రఫీ, జాంగిర్ ముస్లిం మత పెద్దలు మీర్ అసదుల్లా, ఢిల్లీ ఇంజనీరింగ్ భాష, రవూఫ్ ఖాన్, ఆర్.టి.ఖాన్, షేక్ అహ్మద్ తాజ్, అలీ తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్..

- బాధితులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే..



**నరసన్నపేట, మే 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలోని అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను క్యాంపు అందజేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.పోలాకి మండలం,కుసుమపోలవలస పంచాయతీ,చల్లబంద గ్రామం నిమ్మాడ శైలజ అనారోగ్యంతో కారణంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 3,69,246 (మూడు లక్షల అరవై తొమ్మిది వేల రెండు వందల నలభై ఆరు రూపాయలు), పోలాకి మండలం, కొత్తరేవు పంచాయతీ,సొండిపేట గ్రామం సేనాపతి ప్రభావతి మూకాళ్ళ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 60000 (అరవై వేల రూపాయలు), జలుమూరు మండలం, చల్లవానిపేట గ్రామం దుంగ రత్నాలు మూకాళ్ళ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 1,25,000 (లక్ష ఇరవై ఐదు వేలు),జలుమూరు మండలం రావిపాడు పంచాయతీ, తిలారు RS గ్రామం పొట్నూరు అనంతరావు కిడ్నీ వ్యాధి సర్జరీ కోసం 1,57,732 (లక్ష యాభై ఏడు వేల ఏడు వందల ముప్పై రెండు రూపాయలు), సారవకోట మండలం,అలుదు గ్రామం గొల్లపల్లి నిహారిక అనారోగ్యంతో బాధపడుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 40,000 నలభై వేల రూపాయలు చెక్కులను అందించారు. పేద బడుగు బలహీన వర్గాల వైద్య సహాయానికి ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిధిలా ఉపయోగపడుతుందని, బాధితులకు బాసటగా నిలిచేందుకు పెద్ద ఎత్తున సహాయం అందిస్తున్న సీఎంకు అందరూ కృతజ్ఞతలు తెలియజేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**పోలాకి, మే 22, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం సుసరాం గ్రామం బి జె నాయుడు ఫంక్షన్ హాల్లో తమ్మినేని భూషణరావు కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య.ధర్మాన కృష్ణ చైతన్య తోపాటు డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వర రావు, పోలాకి ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కణతి కృష్ణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దుంపల భాస్కరరావు,ఎంపిటిసి అశోక్ బాబు చింతాడ ఉమామహేష్ కనితి సత్తిబాబు, మండల యువజన అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ తోపాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతోత్సవాలలో ధర్మాన కృష్ణ చైతన్య...



**నరసన్నపేట, మే 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో నిర్వహించిన హనుమాన్ జయంతోత్సవాలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య. వంశధార నది తీరాన మడపాం వద్ద వెలసిన శ్రీ అభయాంజనేయ విగ్రహం వద్ద హనుమజ్జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, మార్పు శేఖర్ ఎంపీటీసీ రువ్వ వాసుదేవరావు, రామభక్త హనుమాన్ సేవ సంఘం అధ్యక్షులు తంగుడు జోగారావు, రుప్ప బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీల ఆరోగ్యంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్‌కర్

## : ప్రీ-ఎక్లాంప్సియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**శ్రీకాకుళం, మే 22, మేజర్‌న్యూస్:** గర్భిణీ స్త్రీలలో అధిక రక్తపోటు సమస్యలు తీవ్ర పరిణామాలకు దారి తీసే అవకాశం ఉన్నందున, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్‌కర్ అన్నారు. మే నెలను "గర్భధారణలో రక్తపోటు వికృతుల నెల"గా, మే 22వ తేదీని "ప్రీ-ఎక్లాంప్సియా దినోత్సవం"గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో, జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.




గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని, తల్లి-శిశు సంరక్షణ విషయంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. పరిధిలోని గర్భిణీలను ముందుగానే గుర్తించి, రక్తహీనత, గర్భధారణ డయాబెటిస్, సిఫిలిస్, కాలాయెమారు, హెమోగ్లోబిన్ స్థాయి, ఎచ్ఐవీ, క్షయరోగం వంటి అన్ని పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.

అలాగే, హై రిస్క్ గర్భిణీలను గుర్తించి, గత గర్భధారణలో రక్తపోటు సమస్యలు ఉన్నవారు, అధిక బరువు కలవారు, మధుమేహం ఉన్నవారు, కుటుంబంలో రక్తపోటు చరిత్ర ఉన్నవారు, 20 ఏళ్లలోపు లేదా 35 ఏళ్లకుపైబడినవారు వంటి వారు ప్రత్యేక పర్యవేక్షణకు లోనవ్వాలని సూచించారు.

తీవ్ర తలనొప్పి, చూపు మార్పులు, పొత్తికడుపు నొప్పి, మూత్ర విసర్జన తగ్గడం వంటి ఎక్లాంప్సియా సంకేతాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తగిన పోషణ, విశ్రాంతి, ప్రసవ ప్రణాళికపై కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. రక్తపోటుతో పాటు మూత్రంలో ప్రోటీన్ వచ్చినప్పుడు ప్రీ-ఎక్లాంప్సియా, మూర్ఛలు కూడా రావడం ఎక్లాంప్సియా లక్షణమని వివరించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ సమస్యలకు అవసరమైన చికిత్సా సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. అనిత, డీఐఓ డా. రాందాస్, డిప్యూటీ డెమో వెంకటేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహిని పాల్గొన్నారు.

## చంద్రబాబుకు డీలర్లు సంఘం పాలాభిషేకం.!




**మెరకముడిదాం మే 22 మేజర్ న్యూస్:** యం డి యం వ్యవస్థను రద్దు చేసి మరలా పాత రేషన్ డీలర్ వ్యవస్థను పునరుద్దరింప జేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి చీపురుపల్లి నియోజకవర్గం డీలర్లు అసోషియేషన్ సంఘం పాలాభిషేకం చేసింది.గురువారం ఉదయం చీపురుపల్లి నియోజక వర్గంలోని గుర్ల, గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం నాలుగు మండలాల సంఘం నాయకులు చీపురుపల్లి యం ఎల్ యస్ పాయింట్ దగ్గర చీపురుపల్లి నియోజకవర్గం కి సంబంధించి నాలుగు మండలాల రేషన్ డీలర్స్ మరియు రేషన్ డీలర్స్ నాయకులు యం డి యుం వ్యవస్థను రద్దుపరిచి మరలా పాత విధానం ప్రకారం రేషన్ డీలర్స్ ద్వారా ప్రజా పంపిణీ చేయుటకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కూటమి ప్రభుత్వ నాయకులకు పాలాభిషేకం చేయడం జరిగినది ఈ కార్య క్రమంలో జిల్లా డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కెంగువ. శ్రీనివాసరావు మరియు మండల ప్రెసిడెంట్ జయ సింహానాయుడు, గొర్లె. ఆనంద్, జమ్ము. ఆదినారాయణ, తవిటి నాయుడ మరియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామారావు గరివిడి ప్రెసిడెంట్ జనార్ధన్ రావు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**బొబ్బిలి,మే 22: మేజర్ న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలో ఆంజనేయస్వామి ఆలయాలు మరియు అన్నసమారాధన కార్యక్రమాలలో గురువారం ఎమ్మెల్యే బేబీనాయన పాల్గొన్నారు. ఈ మేరకు శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి పట్టణం తారకరామ కాలనీ, కృష్ణా టాకీస్ జంక్షన్ వద్ద ఉన్న హనుమాన్ మందిరాలు మరియు బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా ప్రసాదం వడ్డించారు.

## వలసబల్లేరు, జి.శివడ గ్రామాల్లో నెల రోజులుగా పనిచేయని బిఎస్ఎన్ఎల్ సేవలు

**గుమ్మలక్ష్మీపురం, మే 22, మేజర్ న్యూస్:** కురుపాం మండలం జి.శివడ, వలస బలేరు గ్రామాలలో గత నెల రోజుల నుండి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ మేరకు ఆయా గ్రామాల గిరిజన ప్రజలు సేవలు లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న ఒకే ఒక్క బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ గత నెల రోజులుగా సేవలు నిలిచిపోయిన సంబంధిత బిఎస్ఎన్ఎల్ అధికారులు మాత్రం నమ్మకం నేరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై పలువురు అధికారులకు సిబ్బందికి ఫిర్యాదులు చేసినప్పటికీ నేటి వరకు ఏ ఒక్క అధికారి కూడా ఆయా గ్రామాలకు వెళ్లి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్పై కనీసం స్పందన లేదనే గ్రామస్తులు వాపోతున్నారు. గిరిజన గ్రామాలలో చాలామంది బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ మాత్రమే సేవలు పొందుతున్నారు. కానీ ఈ సేవలు ఎప్పటికప్పుడు నెట్వర్క్ సేవలు లేక గిరిజన ప్రజలకు ఇబ్బందులు పెడుతున్నాయి. గిరిజన గ్రామాలు ప్రజలు మీద బిఎస్ఎన్ఎల్ సిబ్బందికి ఎందుకంత కోపం అనీ గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా బిఎస్ఎన్ఎల్ శాఖ సిబ్బంది తమ గ్రామాలలో ఉన్న బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ని అందించకపోతే ఆయా గ్రామ గిరిజన ప్రజలు టవర్ల వద్ద ఆందోళన వ్యక్తం చేస్తామని అంటున్నారు.

# టీడీపీకి తిరుగులేని ప్రజాదరణ: మంత్రి సంధ్యారాణి







**పార్వతీపురం, మే 22, మేజర్ న్యూస్ :** తెలుగు జాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీకి తిరుగులేని ప్రజాదరణ ఉంటుందని ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఉద్ఘాటించారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలోని సౌందర్య థియేటర్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అరుకు పార్లమెంట్ జిల్లా మినీ మహానాడు గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. అరకు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిలారి శ్రావణ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పార్టీ పరిశీలకులు హర్ష కుమార్, కురుపాం, రంపచోడవరం ఎమ్మెల్యేలు జగదీశ్వరి శిరీష దేవి, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు భంజదేవ్, వినీష్, గిడ్డి ఈశ్వరి, పడాల భూదేవి తదితరులు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని, నాలుగు దశాబ్దాలుగా పార్టీ వెన్నంటే ఉండి విజయాలు అందిస్తున్నారని వారి కృషిని మరువలేమని స్పష్టం చేశారు. ఏవైనా చిన్నపాటి సమస్యలు ఉంటే పరిష్కరించుకొని ఐకమత్యంగా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర కు రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉందని స్పష్టం చేశారు. పరిశీలకులు హర్షవర్ధన్, అరకు పార్లమెంటు ఇంచార్జ్ కిలారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో ఎంతోమంది కార్యకర్తలు నాయకులు ఉంటారని అయితే పార్టీ కోసమే తాము ఉన్నామని రుజువు చేసే వాళ్ళు కొంతమంది మాత్రమే ఉంటారని అలాంటి వారిలో పార్వతీపురం ఎమ్మెల్యే విజయ చంద్ర ముఖ్యమైన నాయకుడని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చినప్పటికీ పార్వతీపురం నియోజకవర్గంలో అత్యంత భారీ మెజార్టీతో గెలిచిన విజయ్ చంద్ర టిడిపి శ్రేణులకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ కోసం కార్యకర్తల కోసం విజయ్ చంద్ర చూపుతున్న ప్రేమాభిమానాలు ఆయన మాటల్లోనే అర్థమవుతోందని అన్నారు. అభిమానులు నాయకులు కార్యకర్తల హర్షధ్వానాలు మధ్య పరిశీలకుడు వెల్లడించారు. రాజకీయాలంటే ఏంటో తెలియని పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు వచ్చి చేయి పట్టుకుని తనను నడిపించారని శ్రావణ్ కుమార్ గుర్తు చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అయినా కూడా పార్టీ కోసం కష్టపడి పని చేశారని, అటువంటి వారిని పార్టీ ఎప్పటికీ మరిచిపోదని, స్థానిక నాయకులు వారికి అండగా ఉండాలని సూచించారు. మహానాడు నిర్వాహకుడు పార్వతీపురం ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పార్టీ విజయవంతంగా సాగడానికి క్రమశిక్షణ గల కార్యకర్తలే కారణమన్నారు. పార్టీ కోసం కష్టపడిన తనలాంటి ఎంతో మంది కార్యకర్తలకు ఎన్నో ఉన్నత స్థాయి పదవులు వచ్చాయని, ఆ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని సూచించారు. పార్వతీపురం నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని, ఎవరైనా టిడిపి కార్యకర్తను టచ్ చేయాలంటే ముందుగా తనను టచ్ చేయాలని హెచ్చరించారు. తాను జీవితాంతం పసుపు కండువా వేసుకొని పార్టీ కోసం పని చేస్తూ పార్టీలోనే ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యకర్తలందరికీ ఎల్లవేళలా అండగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్వతీపురంలో అరకు పార్లమెంటు మహానాడు ఇంత పెద్ద ఎత్తున విజయవంతం కావడానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులే కారణమని కొనియాడారు. పార్వతీపురం పార్లమెంటు స్థాయి మహానాడులో తీర్మానం చేసిన అంశాలన్నింటినీ జాతీయ మహానాడులో చర్చించడం జరుగుతుందని ప్రతి తీర్మానానికి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. ఎమ్మెల్యేలు జగదీశ్వరి శిరీష దేవి తదితరులు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చాక తొలిసారిగా పార్లమెంట్ స్థాయి మహానాడు పార్వతీపురం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో విజయవంతంగా జరగడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనమైన ఏర్పాట్లు మధ్య విజయవంతంగా మహానాడు నిర్వహణకు కృషి చేసిన ఎమ్మెల్యే విజయచంద్రను, స్థానిక టిడిపి నాయకులను మంత్రి, పరిశీలకులు, జిల్లా అధ్యక్షుడు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు నియోజకవర్గాల నుంచి నాయకులు,కార్యకర్తలు, ఇన్చార్జ్లు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**బాడంగి, మే 22, మేజర్ న్యూస్:** మండలంలోని ఎరుకల పాకలు, కోడూరు, పిన్నవలస, ముగడ, బాడంగి, తదితర గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు లక్ష్మీపురం మధుర గ్రామమైన ఎరుకల పాకల గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఆ గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి, టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ, ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ గ్రామ ప్రజలు సమక్షంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని ఆయన అన్నారు ఆంజనేయస్వామిని ప్రజలంతా క్షేమంగా ఉండేటట్లు చూడాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## కొత్తపేటలో ఘనంగా హనుమాన్ జయంతి



**నెల్లిమర్ల, మే 22, మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపేట గ్రామంలో శ్రీ మారుతీ యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. అలాగే సాయత్రం ఆలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి




**పాలకొండ, మే 22, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ ప్రజా రోగ్య విభాగమునకు సంబంధించిన ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వివిధ కారణాలు వల్ల కాళీ అయినా పోస్టులలో కరోనా కాలములో పనిచేసిన పారిశుధ్య కార్మికుల్ని నియమించాలని , నగర పంచాయతీలో స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని కోరుతూ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పాలకొండ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నగర పంచాయతీ కార్యాలయం వద్ద మస్టర్ పాయింట్లు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పాలకొండ కమిటీ గౌరవ అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ పాలకొండ నగర పంచాయతీలో ప్రజా రోగ్య విభాగంలో పనిచేస్తున్న వివిధ కారణాలు వలన ఖాళీ అయిన పోస్టులో చేతివాటంతో కొత్తవారిని నియమిస్తున్నట్టు ఫిర్యాదులు ఆరోపణలు వస్తున్నాయని, వాటిపై సమగ్ర విచారణ జరపాలని, సంపూర్ణ పారిశుధ్య నివారణ తగు చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికార యంత్రాంగం పాలకవర్గం వైఫల్యం చెందిందని అన్నారు. పుష్కార్డులు, బిన్నులు పారిశుధ్య విభాగంలో లక్షలాది రూపాయలు ఖర్చవుతుందని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి 2016లో కొత్త పనిముట్లు సరఫరా చేశారని, పుష్కార్డులు ,బిన్నులు సుమారు రెండు సంవత్సరాలు గా పాడైపోయినాయని, వాటి స్థానంలో కొత్తవి సరఫరా చేయడంలో అధికార యంత్రం నిర్లక్ష్యం వహించిందని, పాత పనిముట్లపై వేలాది రూపాయలు ఖర్చు చేస్తుందని, అయినా ఫలితం లేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిముట్లు పాలకొండ పట్నంలో డోర్ టు డోర్ సేకరించిన చెత్త బిన్నులో వేయటానికి ఎక్కడ బిన్నులు లేవని సిల్ట్ క్లియరెన్స్ తొలగించడానికి వాహనాలు లేవని, కార్మికులకు పని భారం పెరుగుతుందని ,పాలకొండ జనాభా ప్రాతిపదిక మీద పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని, కరోనాకాలంలో పనిచేసిన పారిశుధ్య కార్మికులం దరినీ ఉపాధి కల్పించాలని, పారిశుధ్య విభాగంలో ప్రస్తుతం పాలకొండ నగర పంచాయతీ మొత్తం సిబ్బందిలో ఎవరు ఏ కేటగిరిలో పనిచేస్తున్నారో వారిని క్యాటగిరి వారిగా గుర్తించే విధంగా తగు చర్యలు చేపట్టాలని, పాలకొండ సంపూర్ణ పారిశుధ్య నివారణకు తగు చర్యలు తీసుకోవాలని, నెలలో ఒక వారం స్వచ్ఛభారత్ అనే ప్రచార ఆర్భాటాలకు పరిమితం కాకుండా భౌతిక పరిస్థితులు పరిశీలించి చర్యలు చేపట్టాలని ,డంపింగ్ యార్డ్ సమస్య తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పరిష్కారనికి కార్మిక సంఘాలతో అధికారులు జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్ సంజీవి,రఘు,శ్రీదేవి,విమల,వి.ఆంజనేయులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా హనుమాన్ జయంతి



**నెల్లిమర్ల, మే 22, మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవ స్థానంలో గురువారం హనుమాన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది వైశాఖ బహుళ దశిమి పూర్వా బాద్ర నక్షత్రంన హనుమాన్ జయంతి ఉత్సవాన్ని జరుపుతారు. కార్యక్రమంలో భాగంగా దేవాల యంలో ప్రాత:కాలార్చన, బాల భోగం నిర్వహించారు. అనంతరం అర్చకస్వాములు ఆంజనేయస్వామికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పళ్లు రసాలతో అభిషేకం చేశారు. సిందూరంతో ఆంజనేయ స్వామికి సహస్ర నామాలతో విశేష అర్చన కార్యక్రమం నిర్వహించారు. సహాయ కమిషనర్ వై శ్రీనివాసరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**పూసపాటిరేగ, మే 22, మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కుమిలిలో ద్వాదశ దేవాలయంలో ఉన్న హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. హనుమాన్ కి తమలపాకులతో కూడిన పూజలతో పాటు సహస్ర కుంకుమార్చన లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్న వితరణ కార్య క్రమం కూడా నిర్వహించారు. పూసపాటి రాగులో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తమలపాకుల పూజతో పాటు సింధూరంతో కూడిన కొంకుమార్చనను నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చౌడమ్మ అగ్రహారంలో ఉన్న ఆంజనేయ స్వామికి ఘనంగా కుంకుమార్చన పూజలను నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పూసపాటి పాలెం లో ఉన్న అభయ ఆంజనేయ స్వామికి తమలపాకులు పూజలతో పాటు కుంకుమార్చన పూజలను కూడా నిర్వహించారు.

## ప్రపంచ ప్రీ క్లాంప్సియా దినోత్సవ ర్యాలీ



**గరుగుబిల్లి, మే 22, మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రీక్లాంప్సియా దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ప్రపంచ ప్రీక్లాంప్సియా గురించి అవగాహన కల్పించారు. అనంతరం వైద్యాధికారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రీక్లాంప్సియా గర్భధారణ సమయం లో వచ్చే ఒక ప్రమాదకరమైన పరి స్థితి అని ఈవ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా, గర్భవతులు ముందస్తుగా గుర్తిస్తే చికిత్స చేయించుకోవడానికి మరి యు ప్రమాదాలను తగ్గించడానికి వీలుంటుందని తెలిపారు. ప్రీక్లాంప్సి యాను పూర్తిగా నివారించ లేక పోయినా,కొన్ని జాగ్రత్తలు తీసు కోవడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించ వచ్చని గర్భవతులు క్రమం తప్ప కుండా వైద్యులను సంప్రదించడం, సరైన ఆహారం తీసుకోవడంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రీక్లాంప్సియా నిర్ధారణ అయిన వెంటనే, తక్షణమే చికిత్స చేయిం చడం చాలా ముఖ్యమని చికిత్స ద్వారా తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. 2025 లో ప్రపంచ ప్రీక్లాంప్సియా దినోత్సవం యొక్క థీమ్ గురించి ప్రీక్లాంప్సియా ఫౌండేషన్ చెబుతోందని ఈథీమ్ ద్వారా ప్రజలకు ప్రీక్లాంప్సియా గురిం చి మరింత సమాచారం అందించ డానికి సందేహాలను నివృత్తి చేయ డానికి ఉద్దేశించబడిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ చిన్న మ్మి, రవణమ్మ, చింతాడ ఉదయ కుమారి,దుర్గాప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో గీతం బిజినెస్ స్కూల్ ప్రవేశ పరీక్ష

### మెడ్‌టెక్ జోన్‌తో కలిసి ఎంబీఏ కోర్సు



**మధురవాడ, మే 22, మేజర్ న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో నిర్వహిస్తున్న యుజి మరియు పిజి మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశాలకు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షను ఈ నెల 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. గీతం లో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిరచారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా యుజి స్థాయిలో బికామ్, బిబిఎ (బిజినెస్ ఎనలిటిక్స్) బిబిఎ (ఫైనాన్సియల్ మార్కెట్స్), జనరల్ బిబిఎ కోర్సులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పిజి స్థాయిలో ఎంబిఎ కోర్సుతో పాటు వైద్య ఆరోగ్య రంగంలో నిపుణులకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ మరియు అకాడమి ఆఫ్ హస్పటల్ మేనేజ్‌మెంట్‌తో సంయుక్తంగా ఎంబిఎ హస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. తరగతి గది బోధనతో పాటు వైద్య రంగంలో అవసరమైన ప్రాక్టికల్ శిక్షణ అనుభవాలను జోడిస్తూ ఈ కోర్సును రూపొందించామని, పెరుగుతున్న ఆసుపత్రుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్య రంగానికి అవసరమైన విధంగా ఎంబిఎ హెల్త్‌కేర్ అండ్ హస్పటల్ మేనేజ్‌మెంట్ కోర్సు ద్వారా నిపుణులను అందించాలన్నది తమ లక్ష్యం అన్నారు. ఈ కోర్సులకు సంబందించి ప్రవేశాలకు గాను గీతం బిజినెస్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ -2025 (జిబాట్)ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎద్కైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ తత్సమాన కోర్సులో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు ఆసక్తి గల విద్యార్థులు గీతం అడ్మిషన్ టెస్ట్ -2025 ధరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ప్రవేశ పరీక్షలో లభించిన మార్కుల ఆధారంగా వ్యక్తిగత ఇంటర్వ్యూలను నిర్వహించి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా ఎంబిఎ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధ్యయనం చేయడం పరిష్కారాలు కనుగొనడం పై శిక్షణ ఇవ్వటానికి యుఎస్ఎ మరియు యుకె లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని డీన్ తెలిపారు. గీతంలో ఎంబిఎ అభ్యసించే విద్యార్థులు ఐసిఐపి కార్యక్రమంలో భాగంగా అమెరికా, యుకెలలోని భాగస్వామ్య విశ్వవిద్యాలయాలకు వెళ్ళి తొమ్మిది నెలల పాటు వివిధ అంశాలపై అధ్యయనం చేస్తారని, అలాగే భాగస్వామ్య విశ్వవిద్యాలయాలలోని ఫ్యాకల్టీ సభ్యుల మధ్య పరస్పర మేధో సహకారం ఏర్పడుతుందన్నారు. అంతర్జాతీయ కార్పొరేట్ రంగ వాతావరణాన్ని పరిశీలించి అధ్యయనం చేసే అవకాశం వల్ల ఎంబిఎ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని ఆయన పేర్కొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం.. వినియోగదారులు సహకరించగలరు

**బాడంగి, మే 22 (మేజర్ న్యూస్):** బాడంగి మండలంలోని గజరాయనివలస 33/11 కె.వి.ఏ. సబ్‌స్టేషన్ పరిధిలోని బాడంగి హెడ్‌క్వార్టర్ ఫీడర్‌కు చెందిన పలు గ్రామాల్లో నేడు (శుక్రవారం) ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడనుంది. ఈ విద్యుత్ అంతరాయం బాడంగి, డొంకినవలస రైల్వే స్టేషన్, ముగడ న్యూ కాలనీ, మల్లంపేట, సన్‌ప్రాం, కోళ్లప్రాం తదితర గ్రామాలకు వర్తించనుంది. విద్యుత్ లైన్లపై ఉన్న చెట్టు కొమ్మలను తొలగించి, సరఫరాలో గల అంతరాయాలను తొలగించేందుకు ఈ చర్యలు చేపడుతున్నామని గురువారం మండల విద్యుత్ అధికారి శివశంకర్ విలేకరులకు తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ వినియోగదారులు తాత్కాలికంగా ఎదురయ్యే అసౌకర్యానికి సహనం చూపించి, సహకరించవలసిందిగా ఏపీ ఈపీడీసీఎల్ బాడంగి మండల అసిస్టెంట్ ఇంజినీర్ శివశంకర్ విజ్ఞప్తి చేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ మెచ్చిన బడి నుండి పొలంబడికి

### 200 పాఠశాలల్లో మనబడి మనతోట అమలు



**గరుగుబిల్లి, మే 22, మేజర్ న్యూస్:** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ పర్యా వరణ శాఖ నిర్వహించిన బయోడైవ ర్సిటీ సదస్సులో జట్టు ట్రస్ట్ ఆధ్వర్యంలో బడి నుండి పొలం బడికి కాన్సెప్ట్ మీద ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జట్టు సంస్థ ప్రతినిధులను అభినందించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు జరుగుతున్న ఈకాన్సెప్ట్ తనకు నచ్చిందని దీనిమీద మరింత చర్చించడానికి తన కార్యాలయానికి రావాలని జట్టు ట్రస్ట్ సభ్యులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆహ్వానించారు. మనబడి మనతోట పేరుతో జిల్లా కలెక్టర్ సహకారంతో జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు 200 పాఠశాలల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం, ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక పుస్త కాలను ప్రచురించి, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగు తోంది. ఈకార్యక్రమంలో విద్యార్థులు ఆడుతూ పాడుతూ బడి తోటలో కూరగాయలు, పండ్లు ,పూలు పండి స్తూ వ్యవసాయం పట్ల అవగాహన చేసుకుంటున్నారని తెలుసుకుని డిప్యూటీ సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జట్టు ట్రస్ట్ డిప్యూటీ సీ. ఈ. ఓ. ఎం నూకం నాయుడు, జట్టు ట్రస్ట్ డెవల ప్మెంట్ మేనేజర్ డోల్లు నవజీవన్ లు ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్ర మం గురించి డిప్యూటీ సీఎంకు వివరించారు.

## గరుగుబిల్లి టీడీపీ మండల కన్వీనర్‌గా నారాయణస్వామిని నియమించాలి



**గుమ్మలక్ష్మీపురం, మే 22, మేజర్ న్యూస్:** కురుపామ్ నియోజకవర్గం గరుగుబిల్లి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్గా మరడాణ స్వామి నాయుడును నియమించాలని మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వర్కి గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో కన్వీనర్లను మార్చేందుకు ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో గరుగుబిల్లి మండలానికి కూడా నూతనంగా స్వామి నాయుడును కన్వీనర్ గా నియమించాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన త్వరలో పలువురు నాయకులు పాల్గొన్నారు

## ట్రైబుల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులుగా ఎమ్మెల్యే జయకృష్ణ, తేజోవతి, మాలయ్య



**పాలకొండ, మే 22, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ట్రైబుల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులుగా పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మోజోరు తేజోవతి, మాజీ ఎంపిపి సవర మాల య్యాలు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రైబుల్ అడ్వైజరీ కమిటీని గురువారం ప్రకటించింది. గిరిజన శాఖ మంత్రి చైర్మన్‌గా ట్రైబుల్ వెల్ఫేర్ సెక్రటరీ, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎస్సీ, ఎస్టీ డైరెక్టర్ సభ్యులుగా ఉన్న కమిటీలో 16ని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీలో పాలకొండ ఎమ్మెల్యేతో పాటు గత ఎన్నికల్లో పాలకొండలో టీడీపీ టికెట్ ఆశించిన తేజోవతికి ఈ కమిటీలో స్థానం కల్పించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మక్కువ, మే 22, (మేజర్ న్యూస్) :** మక్కువ మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం నాడు ఘనంగా నిర్వ హించారు. మండల కేంద్రమైన మక్కువతో పాటు శంబర , కోన , బట్టి వలస తదితర అనేక గ్రామా ల్లో హనుమాన్ జయంతి వేడు కలను భక్తులు ఘనంగా జరుపు కొన్నారు. ఈ సందర్భంగా మక్కువ , బట్టి వలస , కోన గ్రామాల్లో అన్న సమరాధన కార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ జ యంతిని పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు సమర్పించు కున్నారు. బట్టి వలస గ్రామంలో జరిగిన హనుమాన్ జయంతి వేడు కల్లో మండల వైసీపీ నాయకులు మావుడి రంగునాయుడు పాల్గొని హనుమంతునికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం నృత్య ప్రదర్శన ను ఆయన తిలకించారు.

## యోగా దినోత్సవంకు అధికారులు నియామకం



**గరుగుబిల్లి, మే22, మేజర్ న్యూస్:** మండల స్థాయిలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమానికి సంబంధించి పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశాలు మేరకు మండల స్థాయి అధికారులను నియమించ డం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురు వారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. మండల తహసిల్దార్ పి బాల, మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్, మండల వ్యవ సాయ శాఖ అధికారి రేగిడి విజయ భారతి, కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి లను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా మండల ఇంచార్జి ఈ ఓ పిఆర్‌డి చింతల వెంకట కురిమినాయుడు, వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్, మండల విద్యాశాఖ అధి కారి(2) కె కొండలరావులను నియ మించామని ఎంపిడివో పైడితల్లి తెలిపారు.




## పీఎం జన్ మన్ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం, మే 22, మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ దశల్లో ఉన్న పీఎం జన్ మన్ గృహ నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. పార్వతీపురం మండలంలోని చెప్పవానివలస గ్రామంలో పర్యటించి వివిధ దశలో ఉన్న పీఎం జన్ మన్ గృహ నిర్మాణాలను ఆయన గురువారం పరిశీలించారు. గృహ నిర్మాణాలు జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ పనులను మరింత వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించిన రెండవ విడత బిల్లులు మరి కొద్ది రోజుల్లో మంజూరు కానుందని, కావున వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాల సామగ్రి అందుబాటులో ఉన్నది లేనిది ఆరా తీసిన ఆయన పనులకు ఆటంకం లేకుండా అవసరమైన సామాగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని హితవు పలికారు. ఈ పర్యటన కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారి జి. సోమేశ్వరరావు, చిరంజీవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పి. ఎస్. నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సంఘాలుగా ఏర్పడాలి: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం మే 22, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాల రాయితీలు, రుణాలు వర్తించే విధంగా రైతులు సంఘాలుగా ఏర్పడాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ రైతులకు పిలుపు నిచ్చారు. పార్వతీపురం మండలంలోని వెలగవలస గ్రామంలో గురువారం రైతులతో ముఖా ముఖి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ముచ్చటించారు. నిమ్మగడ్డి సాగు, దిగుబడి, ఆదాయం, సాగులోని ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. నిమ్మగడ్డి సాగు ఏ విధంగా ఉంది అని రైతులను ప్రశ్నించగా పంట లాభదాయకంగా ఉందని, వేసవిలో గడ్డి ఆయిల్ అధిక దిగుబడి వస్తుందని తెలియజేస్తూ, సాగునీటీ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని కలెక్టరుకు రైతులు వివరించారు. రైతులు సంఘాలుగా ఏర్పడి రైతులు, ప్రభుత్వం చెరి సగం సహకారంతో నీటి బావులు తవ్వించి సోలార్ విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని సూచించారు. సూక్ష్మ నీటి సేద్యం ద్వారా సాగుకి స్ప్రింక్లర్లు ఉచితంగా అందిస్తామని స్పష్టం చేసారు. ఉపాధి హామీ పథకం కింద నిమ్మగడ్డి సాగు చేసుకొనే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు. ఆయిల్ ఉత్పత్తికి అవసరమైన బాయిలర్లను ఏర్పాటుకు రైతుల భాగస్వామ్యం అవసరమని హితవు పలికారు. గ్రామంలో వలసలపై ఆరా తీసిన ఆయన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందుతున్న విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూజివీడు సీడ్స్ సంపద రకం వరి విత్తనాలను సరఫరా చేయాలని రైతులు కోరగా, తక్షణమే స్పందించి వ్యవసాయ శాఖ కమీషనర్ తో ఫోన్ లో మాట్లాడారు. అదే రకమైన 1318 విత్తనాలు అందుబాటులో ఉన్నందున సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇటువంటి విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యాన వన సహాయకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాలమ్మ, జిల్లా ఉద్యానవన అధికారి బి. శ్యామల, ఎంపీడీఓ గోర్జి రమేష్ బాబు, మండల ఉద్యానవన అధికారి ప్రియాంక, పంచాయితీ కార్యదర్శి వి. భార్గవ్, ఫీల్డ్ అసిస్టెంట్ పి. నూకరాజు, పంచాయతీ కార్యదర్శి వి. భార్గవ్ పాల్గొన్నారు.

# సర్వేర్ తెచ్చిన తంటాలు

- రేషన్‌కార్డు దరఖాసుదారుల సహనాన్ని పరీక్షిస్తున్న సర్వర్లు
- సచివాలయం చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు
- కొన్ని సచివాలయంలో సిగ్నల్ అందక ఇబ్బంది పడుతున్న సిబ్బంది



**సీతానగరం, మే 22, మేజర్ న్యూస్:** ఎంతో ఆశతో రేషన్ కార్డు దరఖాస్తుల కోసం వచ్చిన లబ్ధిదారులకు మిగులుతున్నాయి సర్వర్లు లేకపోవడంతో వెన్ను తిరగవలసిన పరిస్థితి ఉంటుందని లబ్ధిదారులు వాపోతున్నారు. బియ్యం కార్డులకు దరఖాస్తుల కోసం గ్రామ సచివాలయాలకు వెళ్తే ఉదయం పది నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సర్వర్లో పనిచేయడంలేదని సచివాలయ ఉద్యోగస్తులు చెబుతున్నారని అంటున్నారు కొద్దిసేపు పనిచేసిన ఒక్కో దరఖాస్తు నింపడానికి గంటల కొద్ది సమయం పడుతోంది. ఉద్యోగస్తుల సమయంలో సర్వర్లు పనిచేయడం లేదు తర్వాత పనిచేస్తున్నాయి దీంతో కొన్నిచోట్ల వారిని బతిమాలాడుకొని దరఖాస్తులు చేసుకోవలసిన పరిస్థితి వస్తుంది. మొబైల్ ద్వారా ఈ కేవైసీ చేయాలన్న అది సరిగా పనిచేయడం లేదు గడిచిన 10 రోజులు నుండి సమస్య ఉన్న పరిష్కారం మాత్రం చూపడం లేదు అంటున్నారు.

పేదోళ్లు చాలామందికి వివాహ ధృవీకరణ పత్రాలు ఉండవు కానీ కొత్తగా పెళ్లి అయిన వారు బియ్యం కార్డులో కుటుంబ సభ్యుడి పేరు చేర్పించాలంటే వివాహ ధృవీకరణ పత్రాలు కావాలంటున్నారు. దీంతో వారి కొత్తగా పెళ్లి కార్డులు ప్రింట్లు చేయించుకునే వాటిని పట్టుకుని సచివాలయాలకు పరుగులు తీస్తున్నారు పెళ్లయిన అరవ రోజుల్లోగా అయితే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు అంతకుమించితే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లాలని అంటున్నారని దరఖాస్తుదారులు వాపోతున్నారు. చాలామందికి పెళ్లయి ఎన్నో ఏళ్లు అవుతుంది చలానాకు 500 రూపాయలు. కార్డు ప్రింట్ కు 500 రూపాయలు. ఖర్చులకు మరో 3000 వరకు అవుతుందని దరఖాస్తుదారులే చెప్తున్నారు. దీనికి తోడు విపరీతమైన జాప్యం అవుతుంది ఈలోగా గడువు ముగుస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గత తేదేపా హయంలో ఉండే కళ్యాణ మిత్రు పథకం వైసీపీ ప్రభుత్వం వచ్చాక తొలగించడంతో ఇక్కట్లు మొదలయ్యేయని వారు అంటున్నారు వివాహ దృవీకరి పత్రం అవసరం లేదని అధికారులు చెప్తున్నారు అయితే వివాహ నమోదు నెంబరు ఫోటో ఇస్తేనే దరఖాస్తు అప్పులో నవ్వుతుంది కార్డు విభజించాలనుకుంటే హౌస్ హెూల్డర్ నెంబర్ అడుగుతుంది కొత్తగా ఇంటి నెంబర్లు ఇవ్వకపోవడంతో చాలామంది నమోదు చేసుకోలేకపోతున్నారు. మండలంలో లక్ష్మీపురం సచివాలయంలో ఇంటర్నెట్ సిగ్నల్ పూర్తిస్థాయిలో అందకపోవడంతో ఎటువంటి ఆన్లైన్లో సంబంధించి పనులు జరగడం లేదు కొత్త కార్డులకు దరఖాస్తులు ప్రభుత్వం ఇచ్చిన ఆనందాన్ని దరఖాస్తుదారులు సచివాలయం వెళ్లేసరికి తీవ్రమైన నిరాశతో వెనక్కు వెళ్ళవలసిన పరిస్థితి దాపించింది . ఎటువంటి అప్లికేషన్ అప్లోడ్ చేయాలన్న డి ఎ సంబంధిత డాక్యుమెంట్లు లేదా దరఖాస్తుదారులను పట్టుకొని సిగ్నల్ వచ్చే ప్రదేశాలకి వెళ్లి అప్లోడ్ చేసుకోవాల్సిన పరిస్థితి . ఒక్కొక్క సమయంలో మండల హెడ్ కోటర్స్ కూడా వెళ్లి అప్లోడ్ చేసుకోవాల్సిన పరిస్థితి.ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## గుమ్మలక్ష్మీ పురంలో భారీగా కురిసిన వర్షం





**గుమ్మలక్ష్మీపురం, మే 22, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురంలో గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుండి ఏకధాటిగా కురుస్తున్న వర్షం. గత 12వ తేదీ నుండి బుధవారం వరకు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ వేపారమ్మ తల్లి గ్రామ దేవత పండగలతో ఉక్కిరి బిక్కిరి అయిన గుమ్మలక్ష్మీపురం పంచాయతీ ప్రజలకు నేడు పడుతున్న భారీ వర్షంతో ఆనందాలు వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం 2:00 వరకు ఉక్కపోతతో విలవిల్లాడిన ప్రజలు పడుతున్న వర్షానికి ఆనందంతో కాస్త సేద తీరుతున్నారు. ఒకపక్క కరెంటు అప్పుడప్పుడు ఇబ్బందులు పెడుతున్నప్పటికీ ఉక్క పోతతో విలవిలాడిన గ్రామస్తులు గురువారం మధ్యాహ్నం నుండి పడుతున్న వర్షానికి ఆనందానికి అవధులు లేకుండా పోయిందని చెప్పొచ్చు. దీంతో పొలాల్లో కూడా నీరు నిండి రైతులకు దుక్కులకు ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. అలాగే గ్రామంలో ఏ వీధి రోడ్లు చూసిన నీటితో నిండి చల్లగా వాతావరణం మారిపోయింది. ఇక చూస్తే వర్షం మాత్రం గుమ్మ లక్ష్మీపురం చుట్టుపక్కల నాలుగు, ఐదు కిలోమీటర్లు లోపల మాత్రమే పడిందని, ఆ తర్వాత ఎక్కడ పడలేదని సమాచారం బట్టి తెలిసింది. అంటే గత తొమ్మిది రోజులుగా గ్రామంలో నిర్వహించిన వేపారమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలలో ఉక్క పూతతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలకు వేపారమ్మతల్లి చల్లదనం చేసిందని చెప్పొచ్చు.

## ప్రీ-ఎక్లంప్సియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



**పార్వతీపురం,మే22, మే 22, మేజర్ న్యూస్ :** గర్భిణీల్లో ప్రీఎక్లంప్సియా ఒక ప్రమాదకర సూచికని,సకాలంలో లక్షణాలు గుర్తించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ప్రపంచ ప్రీ - ఎక్లంప్సియా దినోత్సవం సందర్భంగా సందర్భంగా గురువారం ఆరోగ్య కార్యాలయం ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ గర్భవతుల సమయంలో హైరిస్క్ సమస్యలు ముందస్తుగా గుర్తించాలని ఇందులో ప్రీ ఎక్లంప్సియా ఒక ప్రమాదకర సూచికని లక్షణాలతో ముందస్తుగానే గుర్తించి తగు చికిత్స,పర్యవేక్షణ తప్పనిసరి అని సూచించారు. బిపి అధికంగా ఉండటం (140/90 పైన),తీవ్రమైన తలనొప్పి,దృష్టి సమస్య,ముఖం చేతులు కాళ్ళు ఉబ్బడం,మూత్ర విసర్జన తగ్గడం,ఎపిగ్యాస్ట్రిక్ నొప్పి లక్షణాల ద్వారా గుర్తించాలన్నారు. అదే విధంగా గతంలో గాని,కుటుంబ సభ్యుల్లో గానీ ఇటువంటి ఉన్నాయా అని తెలుసుకోవాలి. మొదటి కాన్పు,కవలలు,బహుళ కాన్పులు,ఒబెసిటీ ఉన్నవారిలో ఎక్కువగా ఈ సమస్య ఉండే అవకాశం ఉందన్నారు.బిపి ఖచ్చితంగా నమోదు చేస్తూ ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాలని, యూరిన్ అల్బుమిన్ పరీక్షా నివేదికలు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డా పిఎల్. రఘుకుమార్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి,డిపిఓ లీలారాణి,కార్యాలయ సూపరింటెండెంట్ కామేశ్వరరావు,డిసిఎం విజయలత,సిసి శ్రీనివాసరావు,వైద్య మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో



**సీతానగరం, మే 22, మేజర్ న్యూస్:** మండలంలోని సూరంపేట. చినబోగిలి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఎంఎస్ఎన్ ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల మస్తరులను వెరిఫికేషన్ చేసి వారి పేర్లను చదివారు అలాగే ప్రభుత్వము నిర్ణయించిన సమయంలో అలాగే నిర్దేశించిన కొలతలు మేరకు వేతనదారులు పనిచేయాలని ప్రతి ఒక్కరూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలని పనులు చేసే ప్రదేశాలలో టెంట్లు వేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉపాధి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## నాగూరులో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**గరుగుబిల్లి, మే 22, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని శ్రీ పంచముఖ ఆంజనే యస్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భముగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు, మాజీ జడ్పిటిసి సభ్యురాలు అక్కేన జగదీశ్వరి తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అదేవిధంగా హనుమాన్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్న సమారాధన



**గుమ్మలక్ష్మీపురం, మే 22, మేజర్ న్యూస్:** గురువారం శ్రీ శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఎల్విన్ పేట రామమందిరంలో అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రామ మందిరం ఆవరణలో హనుమాన్ విగ్రహాన్ని నిర్మించిన ఏల్విన్ పేట గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు మద్ది డిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై హనుమాన్ ప్రసాదాన్ని స్వీకరించారు.

## టిడిపి నేతలను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర







**పార్వతీపురం, మే 22, మేజర్ న్యూస్ :**పార్వతీపురంలో నిర్వహించిన అరకు పార్లమెంటు మహానాడుకు హాజరైన టిడిపి సీనియర్ నాయకులును, ఎమ్మెల్యేలును, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జులు, అధ్యక్షులను ఎమ్మెల్యే విజయచంద్ర ఘనంగా సత్కరించారు. మహానాడు కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో వేదికపై నుండి ముఖ్య నాయకులను సాధరంగా తన నివాసానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ్ చంద్రఅందరినీ శాలువాలతో సత్కరించి, తెలుగు మహిళా నేతలకు చీరలు కానుకగా ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమం తదితర అంశాలపై ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు, అధ్యక్షులు,నాయకులు చర్చించారు. అరకు పార్లమెంటు మహానాడును కనీ విని ఎరుగని రీతిలో విజయవంతంగా నిర్వహించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర ను టిడిపి నాయకులు, ఎమ్మెల్యేలు ప్రశంసలు కురిపించారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి



**బొబ్బిలి, మే 22: మేజర్ న్యూస్:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పక్కి గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన వఅప్పలనాయుడు ఆయన సోదరులు వేణుగోపాలనాయుడు హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆంజనేయస్వామిని దర్శించుకుని ఆకుపూజ, తదితర పూజలు చేశారు. అభయ ఆంజనేయస్వామి అనుగ్రహం నియోజకవర్గ, గ్రామ ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆంజనేయ స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించి దర్శించుకున్నారు.

## ఉపాధి హామీ పనిచేస్తుండగా మహిళ మృతి

**బాడంగి, మే 22, మేజర్ న్యూస్:** మండలంలోని కోటిపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ వేతనదారురాలు ఎస్. తవుడమ్మ(68) గురువారం గ్రామంలోని ఉపాధి హామీ పనుల్లో భాగంగా జగ్గన్న చెరువులో ఉదయం పని చేస్తుండగా అనుకో కుండా ఒకేసారి అస్వస్థతకు లోనయింది వెంటనే తోటి వేతనదారులు నీడలో కి తీసుకుని వెళ్లారు అయినా ప్రయోజనం లేకపోయింది అక్కడికక్కడే ఆమె మృతి చెందింది, మృతురాలు కు ఒక కుమార్తె ఉన్నారు ఆమెకు వివాహం



అయిపోయింది, మృతురాలు భర్త ఇదివరకే చనిపోయాడు ఉపాధి హామీ పనిచేస్తుండగా మహిళ మృతి చెందిన దురదృష్టకరమైన వార్త తెలిసిన వెంటనే ఎంపీడీవో ఎస్ రామకృష్ణ సంఘటనా స్థలమునకు వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు గత ప్రభుత్వం హయాంలో ఉపాధి పని చేస్తుండగా మరణించిన వారికి 50 వేల రూపాయలు అందించేదని నేటి కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని పెంచి రెండు లక్షల రూపాయలు ఇస్తున్నట్లు జీవో విడుదల చేసిందని మృతురాలు కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే దానిని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు పరామర్శించినవారు ఎంపీడీవో తో పాటు ఏపీవో సాయిరాం గ్రామ పంచాయితీ వీఆర్వో కార్యదర్శి ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులున్నారు

## కుష్ఠువ్యాధి, ఫైలేరియా బాధితులకు ప్రత్యేక పాదరక్షకులకు పంపణీ



**మెంటాడ, మే 22: మేజర్ న్యూస్:** చల్లపేట మరియు జక్కువ గ్రామలలో 6 కుష్ఠువ్యాధి బాధితులకు మరియు 6 ఫైలేరియా బాధితులుకు ప్రత్యేక పాదరాక్షకలు గురువారం ఎంపీడీఓ భానుముర్తి చేతులు మీదగా పంపిణి చేయటం జరిగింది.ఈ సందర్బంగా భానుముర్తి గారు మాటలు ఆడుతూవ్యక్తిగత స్వయంసంరక్షణ తోనే అంగవైకల్యం నిర్మూలలించవచ్చునని కావున ప్రత్యేక పదారక్షలు ఉపయోగించుకొని పాదాలు సంరక్షికోవాలని తెలిపారు. ఈ సందర్బంగా లెంక రమణ మాటలు ఆడుతూ విజయనగరం జిల్లాలో లెప్రా సొసైటీ జిల్లా ప్రభుత్వ మహారాజ ఆసుపత్రి లో జిల్లా కుష్ఠు నివారణ అధికారి సహకారం తో కుష్ఠువ్యాధి బాధితలు కు అంగవైకల్యం నియవారానాకై రిఫరెల్ సెంటర్ ద్వారా సేవలు అందించటం జరుగుతుంది అని తెలిపారు. ఇందులో భాగంగా కుష్ఠువ్యాధి బాధితులకు ఉచితంగా ప్రత్యేక పాదారక్షలు అందిచటం, సెల్ఫ్ కేర్ కిట్స్ ఇవ్వటం, ఫిజివో సేవలు అందిచటం జరుగుతుంది అని తెలిపారు.

## జార్ఖండ్‌లో రోడ్డు ప్రమాదం



**నెల్లిమర్ల, మే 22, మేజర్ న్యూస్:** మండలంలోని సారిపల్లి గ్రామానికి చెందిన యువకుడు విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. బంధువులు అందించిన వివరాల ప్రకారం విజయనగరం నుంచి బద్రినాథ్ యాత్రకు ఈనెల 15న బస్ బయలుదేరి వెళ్ళింది. సదరు బస్సుకు డ్రైవర్లుగా సారిపల్లి గ్రామానికి చెందిన నడిపేన పురుషోత్తం, సారిపల్లి శ్రీనివాసరావు వెళ్లారు. 17న అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో జార?ండ్ రాష్ట్రంలోని రామ్ గడ ప్రాంతానికి వెళ్ళేసరికి రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొట్టింది. దీంతో కేబిన్లో కూర్చున్న పురుషోత్తం(27)తో పాటు బొబ్బిలికి చెందిన మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన పురుషోత్తంను మరుసటి రోజు విజయనగరం తీసుకొచ్చి, ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. అయితే ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖ కేజీహెచ్ కు వైద్యులు పంపించారు. అక్కడ చికిత్స పొందుతూ పురుషోత్తం మృతి చెందారు. రామ్ గడ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి తల్లిదండ్రులు, అన్నయ్య ఉన్నారు. అందరితో ఎంతో చనువుగా ఉండే పురుషోత్తం మృతితో సారిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికంది వచ్చిన కుమారుడు మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా దుఃఖిస్తున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**పార్వతీపురం, మే 22, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ సూర్య పీఠంలో క్షేత్రపాలకునిగా వేంచేసియున్న భక్తాంజనేయ స్వామివారికి తమాలార్చన, సింధూరార్చన, నవనీతార్చన జరిగాయి. హనుమత్ షడంగ పారాయణ, రుద్రమన్యుసూక్త పారాయణలు జరిగాయి. విశ్వశాంతి మంత్ర సవనం చేసారు. యజ్ఞశాలలో ఆంజనేయ స్వామివారకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమము అశేషశేముషీనిధి బ్రహ్మ శ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆశీస్సులతో వేమకోటి వివేకానంద, వేమకోటి విశ్వ వరేణ్య శర్మ, వేమకోట గౌతమ విరాట్ శాస్త్రి, పులఖండం జ్ఞాణేష్ శర్మ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ



**బొబ్బిలి, మే 22: మేజర్ న్యూస్:** శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం శ్రీ హనుమాన్ దీక్షా సేవాసమితి, ఆధ్వర్యంలో బొబ్బిలి లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు సాయింత్రం 5 గంటలకు రైల్వే స్టేషన్ జంక్షన్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో హిందూ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 125 ఎకరాల్లో హార్టికల్చర్ అభివృద్ధికి చర్యలు: ఏపీవో త్రినాథరావు



**రామభద్రపురం, మే 22, మేజర్ న్యూస్:** మండలంలో ఉపాధిహామి పథకం కింద ఈ ఏడాది 125 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకంచేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఏపీవో గొలగాని త్రినాధరావు తెలిపారు. ఉపాధిహామి పథకం కార్యాలయంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఇప్పటికే 45 ఎకరాలు గుర్తించామని, ఈ నెలాఖరులోగా మిగతా విస్తీర్ణం గురి స్తామని చెప్పారు. 20 పంచాయతీల్లో ఈ పథకం వర్తిస్తుందని, ఇందులో భాగంగా మునగ, మామిడి, జీడి, కొబ్బరి, సపోటా, డ్రాగన్ ఫ్రూట్ పండించనున్నామని తెలిపారు. అలాగే పూలవె క్కల పెంపకం కింద గులాభీలు, మల్లెలు పెంచడానికి ఆసక్తిగల రైతుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని తెలిపారు. అలాగే మండలంలో ఈ ఏడాది 22 గ్రామ పంచాయతీల్లో ఆరు వేలమందికి ఉపాధి పనులు కల్పిస్తున్నామన్నారు. ఫారంఫాండ్స్, ఎంఐ బ్యాంక్సు, చానల్, షోక్ పిట్స్, రింగ్ ట్రెంచ్లు, ట్రెంచి కమ్ బండ్స్ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. అలాగే ఈ వేసవి కాలంలో పనిచేసేచోట సౌకర్యాల కల్పనకు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఈసీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## భగవంతుణ్ణి తప్ప ఇంక దేనిని అతిగా పట్టించుకోవద్దు

### ప్రముఖ భగవద్గీత ఉపాసకులు రామ్మోహనరావు




**గరుగుబిల్లి, మే 22, మేజర్ న్యూస్:** భగవంతుణ్ణి తప్ప ఇంక దేనిని అతిగా పట్టించుకోవద్దని ప్రముఖ భగవద్గీత ఉపాసకులు ఆధ్యాత్మికవేత్త కంచుమోజు రామ్మోహనరావు భక్తులకు ఉద్బోధించారు. హనుమాన్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని శివ్వాం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గీత పారాయణంతో పాటు సత్సంగ ప్రవచన కార్యక్రమం జరిగింది.హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భగవద్గీత ఉపాసకులు రామ్మోహనరావు భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ కష్టంలో ఉన్నా నీ ఇష్ట దైవమును మరవకుండా ఉండ డం నేర్చుకోవాలన్నారు.తత్ ఫలిత ముగా మీ కష్టం ఎంత ఉన్నా సరే దాన్ని తగ్గించే ప్రయత్నం భగవంతు డు చేస్తాడని పేర్కొన్నారు.ఆనందం లో ఉన్నప్పుడు నువ్వు పెట్టిన పంచభక్ష పరమాన్నాలు తినడానికి తను రానప్పటికీ నువ్వు ఆపదలో ఉన్నప్పుడు మాత్రం మీ కన్నీళు తుడిచి నీ కష్టాన్ని తగ్గించే ప్రయత్నం తప్పక భగవంతుడు చేస్తాడని ప్రవచించారు.ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న చిక్కాల రామారావు దంపతులు



**పాయకరావుపేట, మే 22, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారిని జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ పాయకరావుపేట వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామారావు దంపతులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్న జగతా శ్రీనివాస్



**పాయకరావుపేట, మే 22, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా పెద్దిరాజుపాలెం అభయ ఆంజనేయస్వామి వారిని పిసిసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్ దర్శించుకుని దివ్య ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కట్టా త్రిమూర్తులు, కొండ్ర రమణ, గొర్ల వెంకటరమణ, కట్టా వీరబాబు, కట్టా రాము తదితరులు పాల్గొన్నారు.

## కొల్లివానిపాలెంలో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



**దేవరాపల్లి, మే 22, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో హనుమజ్జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున అభయాంజనేయ స్వామి దేవాలయాలు, రామాలయాల్లో ఆంజనేయ స్వామి వారికి అభిషేకములు, విశేష అర్చనలు మాలాదారులతోపాటు భక్తులు నిర్వహించారు. దేవరాపల్లి సమీపంలోని కొలివానిపాలెం గల అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో కొల్లివానిపాలెం గ్రామస్తులు ఆధ్వర్యంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మహెూత్సవ సందర్భంగా స్వామివారికి ఉదయం 8 గంటల నుంచి విశేష పూజలు వైభవంగా జరిగాయి. దేవరాపల్లి రామాలయం అర్చకులు లక్ష్మీపతి శర్మ ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాలు వివిధ రకాల పల్లారసాలతో శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అలాగే మామిడిపల్లి గ్రామంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అన్ని సమారాధనలు, హన్ మాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ కర్రి సత్యం, స్థానిక సర్పంచ్ కర్రీ సూరీనాయుడు, మాజీ సర్పంచ్ పోతల రాజనాయుడు తదితరులు ఉన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడిగా యాళ్ళ వరహాలు బాబు



**పాయకరావుపేట, మే 22, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడిగా యాళ్ళ వరహాలు బాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం అడ్డు రోడ్ లో జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత వరహాలు బాబును పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. మొదటినుంచి వరహాలు బాబు పార్టీ కోసం నిబద్ధత అంకితభావంతో పని చేశారు. టిడిపి విజయానికి తన వంతు కృషిని అందించారు. యాళ్ళ వరహాలు బాబు నియామకం పట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఆంజనేయస్వామి జయంతి వేడుకలు



**మునగపాక, మే 23, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ, నాగులపల్లి, మునగపాక, తిమ్మరాజుపేట, అరబు పాలెం, వాడ్రపల్లి, తోటాడ, మూలపేట, గంగాదేవి పేట, తదితర గ్రామాలలో తదితర గ్రామాలలో గురువారం అభయ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, నాగులపల్లి మునగపాక ఆంజనేయ స్వామి వార్లను స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం కమిటీలు సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదము అందజేశారు, అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, ఎల్లపు భాస్కరరావు, గోసాల గోవింద, పొ లమరసట్టి నూకాలయ్య, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, జెకె బ్రదర్స్ ,జనసేన వీర మహిళ కురు సరోజిని, సరస్వతి, ఆలయకమిటీ సభ్యులు కాండ్రేగుల మణికంఠ, పీలా క్రాంతి, జగన్, ఓరుగంటి భాస్కర్, వేణు, సాయి, బాలమురళీకృష్ణ, భాస్కర్ రావు, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి తెదేపా మండల అధ్యక్షుడిగా గింజాల లక్ష్మణరావు

**నక్కపల్లి, మే 22, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నక్కపల్లి మండల అధ్యక్షుడిగా గింజాల లక్ష్మణరావు ను నియమిం చారు. గురువారం అడ్డు రోడ్డు సమీపం మినీ మహానాడులో రాష్ట్ర హెూం మరియు విపత్తుల శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత నక్కపల్లి మండలం తెదేపా అధ్యక్షుడిగా లక్ష్మణరావును ప్రకటించారు .దీంతో నూతన అధ్యక్షుడిగా తెదేపా మండల పార్టీ బాధ్యతలను లక్ష్మణరావు చేపట్ట నున్నారు .ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర హెూం మంత్రి అనితకు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులకు, మండల పార్టీ నాయకులకు లక్ష్మణరావు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కొరకు మరింత రీతిగా కష్టపడి పనిచేస్తానని ఆయన తెలిపారు.



## ఆగస్ట్ 15 నుంచి 22 వరకు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర




**నర్సీపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ అభిమానుల సంఘం ఉపాధ్యక్షులు జాజుల రమణబాబు ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి 22వ తేదీ వరకు పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను నర్సీపట్నంలో నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తెలిపారు. బుధవారం ఈ కార్యక్రమాలకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రోజుకోక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, పాటల పోటీలు, డాన్స్ పోటీలు, వీర మహిళలకు సత్కారం, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీలు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, టౌన్ సీనియర్ నాయకుడు మీసాల సత్యనారాయణ, సత్యనారాయణమూర్తి, మామిడి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఐ వి పై అవగాహన కల్పిస్తూ వీధి నాటకం ప్రదర్శన



**అచ్యుతాపురం, మే 22, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో కళాజాత కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆదేశాల మేరకు మాటూరు గ్రామంలోని ఫోర్ రోడ్స్ వద్ద వీధి నాటకం ప్రదర్శించడం జరిగింది హెచ్ఐవి పట్ల సమాజంలో అవగాహన కల్పించడం ద్వారా నిర్మూలించవచ్చు వీధి నాటకం ప్రదర్శించడం జరిగింది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కళాబృందం వారిచే వీధి నాటకం సాయంత్రం 4 గంటలకి ప్రదర్శించడం జరిగింది. హెచ్ఐవి ఏ విధంగా వ్యాప్తి చెందుతుంది అదేవిధంగా వ్యాప్తి చెందకుండా ఎటువంటి నివారణ చర్యలు అదేవిధంగా 2017 యాక్ట్ గురించి మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1097 తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్స్ స్కీమ్ డిస్టిక్ రిసోర్సెస్ పర్సన్ ఎస్ గోవింద రావు మరియు ఆశ నాగమణి , సూపర్వైజర్ చంద్రశేఖర్ మరియు సి ఎల్ డబ్ల్యూలు సరస్వతి మరియు జ్యోతి గ్రామ ప్రజలు యువత పాల్గొనడం జరిగింది.

## శ్రీ మరిడిమాంబిక అమ్మవారిని దర్శించుకోవడానికి పోటెత్తిన భక్తులు



**అచ్చుతాపురం, మే 22, మేజర్‌న్యూస్:** మండలంలో భోగాపురం గ్రామంలో వెలిసిన ఉన్న శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర కు గురువారం పోటెత్తిన భక్తులు వేకువ జాము నుండి అమ్మవారి నీ దర్శించుకోవడానికి ఉదయం నుండి భక్తులు వైన్లు కట్టారు. గ్రామ యువకులు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాలం పైడ్రాజు, అచ్చుతాపురం మండల జడ్పిటిసి లాలం రాంబాబు గ్రామస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**పలాస, మే 22, మేజర్‌న్యూస్:** పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు గురువారం కడు రమ్యంగా జరిగాయి. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 20వ వార్డు పరిధి లేబర్ కాలనీ మరియు శివాజీ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి పూజా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఆలయ అర్చకుడు ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు,సహస్రనామపూజ, నాగవల్లీ దళార్చన,సింధూరంతో పూజ,నిమ్మకాయల మాల, తమలపత్ర మాల,అలంకరణ,ధూపదీప నైవేద్య హారతి,మంత్ర పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు.అభయాంజనేయ పూజా కమిటీ నిర్వాహకులు,ఆ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి అంబటి.ఆనందరావు మాట్లాడుతూ వాయువేగంతో ప్రయాణం చేసి కార్యాన్ని పూర్తి చేయగల కార్యసాధకుడు హనుమంతుడని అన్నారు.జితేంద్రియుడు,బుద్ధిమంతులలో శ్రేష్ఠుడు,వానర ప్రముఖుడు, వాయు నందనుడు అయిన హనుమంతుడు అందరికీ ఇష్టదైవమని పేర్కొన్నారు. హనుమంతుడిలో నిండుగా,మెండుగా ఉండే బుద్ధిబలం, దేహబలం,యశస్సు,ధైర్యం,నిర్భయత్వం,ఆరోగ్యం,ఉత్సాహం, వాక్పటుత్వం, కార్యదక్షత వంటి లక్షణాలు ఆ స్వామిని కొలిచే భక్తులకూ సంక్రమిస్తాయని అన్నారు.హనుమంతుడి అనుగ్రహంతో భక్తులు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ధర్మానికి,ఐక్యతకు ప్రతీక వీర హనుమాన్ అని తెలిపారు.ఆరాధన సేవకు నిలువెత్తు సాక్ష్యం హనుమంతుడు అని కొనియాడారు.రామాయణ ఘట్టంలో హనుమంతుడి సేవ అమోఘం అని,రాముడిని గుండెల్లో పెట్లుకున్న అపర భక్తుడు ఆంజనేయస్వామి అని అన్నారు.హనుమంతుడి ధైర్యం,వీరత్వం,బలం,జ్ఞానం,భక్తి వంటి లక్షణాలు నేటి యువతరానికి ఆదర్శనీయం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ధర్మాపు.విజయ్ కుమార్,దూపాన.కృష్ణారావు,పొట్నూరు. షణ్ముఖరావు,పొట్నూరు.అచ్యుత రావు,గజ్జి. బాలయ్య, కొవిరి.జగన్, కోనేరు. కాళిదాస్, బమ్మిడి.సుధాకర్,బూర్జిపేట.గోవింద్,కొమర. దేవరాజు,చీకటి.కామరాజు,పత్తి.వెంకటరమణ, నారంశెట్టి.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పిడుగుపాటుకు మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్తకు ఆర్థిక సహాయం



**శ్రీకాకుళం, మే 22, మేజర్‌న్యూస్:** పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు పార్టీయే కాక పార్టీ నాయకులు కూడా మేమున్నామంటూ ఆదుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మంగళవారం పిడుగుపాటుకు శ్రీకాకుళం పట్టణంలోని బుచ్చి పేటకు చెందిన గేదెల రాజారావు, మృతి చెందగా కుమారుడు నాగార్జున తీవ్ర గాయాలయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ కుటుంబం ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శాసనసభ్యులు గొండు శంకర్ మానవత దృక్పథంతో 50 వేల రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పార్టీ కూడా ఆదుకుంటుందని పార్టీ నమ్ముకున్న కార్యకర్తలకు పార్టీ మరియు నాయకులు కూడా ఈ విధంగా సహాయం చేయడం ప్రజలు ఎంత సంతోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి గిరిజ శంకర్ తదితరులు పాల్గొన్నారు...

## హనుమాన్ ఆశీస్సులు అందరికీ అందాలి..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, మే 22, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా పోలాకి మండలం రాళ్లపాడు గ్రామంలో మరియు నరసన్నపేట మండలం,మడపాం నది తీరాన ఉన్న అభయాంజనేయ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి ,తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.హిందువుల ఐక్యతకు,సమైక్యతకు నిదర్శనంగా హనుమాన్ జయంతి నిలుస్తుందని,శ్రీరాముడి బంటు హనుమాన్ ఆశీస్సులు అందరికీ కలగాలని,ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## వాడవాడలా అభయాంజనేయస్వామి జయంతి పూజలు

**ఆమదాలవలస రూరల్, మే 22, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలంలో అక్కులపేట, వంజంగిపేట, వంజంగి, కామిరెడ్డిపేట, చిట్టివలస, బొబ్బిలిపేట, చీమలవలస, కలివరం, తమ్మయ్యపేట, జీకేవలస, వెదుళ్లవలస, నెల్లిపర్తి, కొర్లకోట, ఊసవానిపేట, ఇండస్ట్రియల్ ఏరియా, లక్ష్ముడు పేట, తదితర గ్రామాల్లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాల్లో గురువారం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాల్లో భాగంగా విఘ్నేశ్వర పూజ, పరిషత్ అఖండ దీపారాధన, విశేష



హెూమములు, సిృ్యధూ, తమలార్చనలు, అంకరణలు చేశారు. పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించడంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జిల్లా సాఫ్ట్‌బాల్ ఆసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్**



**ఆమదాలవలస, మే 22, మేజర్‌న్యూస్:** సాఫ్ట్ బాల్ క్రీడల అభివృద్ధికి తగిన ప్రోత్సాహాన్ని అందజేయడం జరుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం పట్టణంలో జిల్లా సాఫ్ట్ బాల్ ఆసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సాఫ్ట్‌బాల్ రాష్ట్ర అధ్యక్షులు హెూదాలో ఎమ్మెల్యే హాజరై ఎన్నికలు నిర్వహించారు. ప్రెసిడెంట్‌గా కూన రవికుమార్, సెక్రయిటరీగా సూర శ్రీనివాసరావు, టెజరర్ జీవీ సత్యన్నారాయణ, ఛైర్మన్‌గా కె.నరసింహారాజు, కన్వీనర్ హరిదార్, ఆర్గనైజింగ్ సెక్రయిటరీ ఎంవీ రమణ, వైస్ ప్రెసిడెంట్‌గా 1 ఎం.తిరుపతిరావు, వైస్ ప్రెసిడెంట్ 2 సురేష్, జాయింట్ సెక్రయిటరీ 1 డిల్లేశ్వరరావు, జాయింట్ సెక్రయిటరీ 2 ఆనంద్ కిరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాబూరావు, ఎస్వీ రమణ, పెంటయ్య, రామరాజు, వరలక్ష్మి, దుర్గాప్రశాంతిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ఎన్నికయిన సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. క్రీడారంగం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**ఆమదాలవలస, మే 22, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో ఇండస్ట్రీయల్ జంక్షన్‌లో ఉన్న శ్రీహనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఆంజనేయస్వామికి మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వసునామ సంవత్సర వైశాఖ మాస బహుళ దశమి సందర్భంగా ఆంజనేయస్వామి విగ్రహానికి అఖండ దీపారాధన, పూజా సంకల్పం, రక్షాసూత్రధారణ, మండపావాహనము, సింధూర అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## మినీ జెట్టితో మత్స్యకారుల జీవితాలు మారనున్నాయి : ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, మే 22, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం పెదగనగల్ల పేట వద్ద మినీ జెట్టి మంజూరు కావడంతో మత్స్యకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీని దృష్టిలో పెట్టుకొని మత్స్యకారులంతా ఏకీభవంతో స్వాగతించాలని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. గురువారం పెద గనగల్ల వాని పేట మత్స్యకారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మత్స్యకారులతో స్వయంగా మాట్లాడి వారికి అవగాహన జెట్టి వల్ల కలిగే లాభాలను మత్స్యకారులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో వారికి వివరించారు. మాట్లాడుతూ, మినీ జెట్టి వల్ల మత్స్యకారులు వేటకు వెళ్లేటప్పుడు చేపలను ఒక ప్రదేశంలో ఉంచేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అంతేకాకుండా అలలు తాకిడిలో బోట్లు బోల్తా పడి చాలామంది మత్స్యకారులు మృతి చెందుతున్నారని అందువల్ల అటువంటివి జరగకుండా ఇటువంటి జెట్టీలు ఎంతో ఉపయోగపడతాయని. ఈ ప్రాంతంలో ఉన్న వాళ్ళందరూ ఏకాభిప్రాయంతో ఏర్పాటు చేసేందుకు అంగీకరించాలని తెలిపారు. మత్స్యకారులంతా వారి వారి అభిప్రాయాలు తెలుపుతూ మినీ జెట్టి నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తీర్మానం చేశారు.మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శాసనసభ్యులతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



**మెలియాపుట్టిఎ, మే 22, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి, కోసమాల, పట్టుపురం, గొప్పిలి తదితర గ్రామాలలో ఉన్న హనుమాన్ దేవాలయాల వద్ద గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెలియాపుట్టి లో అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు తిరు స్వామి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామివారికి తమల పాకుల అర్చన, సింధూరార్చన వంటి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాత సమాధానం కార్యక్రమం నిర్వహించారు.

## రామకృష్ణ పురంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**టెక్కలి, మే 22, మేజర్‌న్యూస్:** మండలంలోని వీర రామకృష్ణాపురం గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ సంజీవ పార్వతి ఉద్ధారక స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బెండి నర్సింగరావు, పార్వతి దంపతులు చేతులు మీదుగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు, హెూమాలు వేద పండితులతో నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు.ఈ మధ్యనే ఆలయాన్ని జీర్ణోధరణగావించి పునః ప్రతిష్ట కార్యక్రమాలను కూడా అఖండమైనటువంటి విజయ అభివృద్ధి పథంలో జరిపించడం జరుగుతుందని, అప్పట్నుంచి ఈ శ్రీరాముని ఉత్సవాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఈ విగ్రహం అప్పుడు కర్ణాటక వంశస్థులు చెప్పినటువంటి విగ్రహం అని, ఆ రూపురేఖలతో సంబంధించి రామరామ యుద్ధంలో సంజీవ పర్వతాన్ని తీసుకొచ్చిన సందర్భంలో చేక్కినటువంటి విగ్రహం అని అన్నారు. ఈ సంజీవ పార్వతి ఉద్దారక స్వామి సంకటమోచన హనుమాన్ ఈ మారుమూల గ్రామంలో ఉండడం వల్ల సరైన ఆదరణ లభించగా దీనికి పట్టించుకునే నాథులు లేకపోయిన పరిస్థితుల్లో అభివృద్ధికి నోచుకోలేక పోవడం జరిగింది కానీ, స్వామివారి మహిమ వల్ల సుదుర ప్రాంతాల నుంచి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటూ ఉన్నారు. సంకటమోచనా విగ్రహాన్ని దర్శించి స్వామివారి తీర్థప్రసాదాలు గాని సేవించినట్లయితే సుదీర్ఘకాలం నుంచి ఉన్నటువంటి అకాల వ్యాధులు కూడా నెరవేరతాయని ఇక్కడ స్వామివారి వైసిష్ట్యం అని బ్రాహ్మణులు స్పష్టంగా తెలిపారు. అనంతరం ధర్మకర్త నర్సింగరావు మాట్లాడుతూ ఈ ఆలయం మా ముత్తాతలు నిర్మించారని, సుమారు 200 నుండి 300 సంవత్సరాలు కిందట, స్వయంభుగా దొరికినటువంటి విగ్రహం అని అన్నారు. ఈ తరహా విగ్రహం మన ఆంధ్రప్రదేశ్లో ఎక్కడా లేదని, ఇవన్నీ కర్ణాటక తరహా విగ్రహాలని, ఈ విగ్రహం చాలా మహిమ కలిగినటువంటి విగ్రహం అని అన్నారు. ఆలయ నిర్మాణం మొదటి భాగం నుండి ఎన్నో ఉత్కంఠ కరోనా లాంటి సమస్యలు రోజులు వచ్చినప్పటికీ పూర్తి అయిన వరకు ఎలాంటి ఆకంటాలు లేకుండా పూర్తి చేసుకున్నట్లు తెలియజేశారు. ఈ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు, ప్రజలు ఎంతో సహకరించారని అందుకే ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తి జరిగిందని తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తోపాటు గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కశింకోటలో ఘనంగా హనుమాన్ జయంతి



**కశింకోట, మే 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కశింకోట జనసేన వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్వామివారికి నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మధ్యాహ్నం భారీ ఎత్తున 4000 మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. రెడ్డి త్రినాథ్, తాకాసి కృష్ణ, వేగిరామరాజు, బొడ్డెర నూకరాజు, కందాల జగన్నాథ రావు, రిక్షా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక హనుమాన్ జయంతి

### – శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు. శంకర్

### – అలరించిన హనుమాన్ జయంతి భారీ బైక్ ర్యాలీ



**శ్రీకాకుళం టౌన్, మే 22, మేజర్‌న్యూస్:** మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక హనుమాన్ జయంతని ఎమ్మెల్యే గొండు. శంకర్ గురువారం అన్నారు. హనుమంతుని భక్తిభావం, కృతజ్ఞతాభావం, మానవుని జీవితం ఎలా ఉండాలో ప్రతీక ఈ బైక్ ర్యాలీ అన్నారు. శ్రీకాకుళం నలుమూలల నుండి ఆధ్యాత్మిక భావంతో తరలి వచ్చిన ప్రజానీకానికి, అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, కార్యకర్తలకు అభినందన కృతజ్ఞతలన్నారు. గత ఐదారు సంవత్సరాలనుండి శ్రీకాకుళంలో బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నారని, హనుమాన్ జయంతి బైక్ ర్యాలీ ముఖ్యంగా యువతను మేల్కొల్పటమే ముఖ్య ఉద్దేశ్యమని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, దేశ భక్తిని చాటి చెప్పటమే ఈ బారి బైక్ ర్యాలీనన్నారు. మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మనందరికీ ఉత్సహం, ఆనందం, భక్తి భావం, అంకితభావంతో ఉండటాన్ని నేర్పేధీ హనుమంతుడన్నారు. అలాంటి హనుమంతుని జయంతిని పురస్కరించి భారీ బైక్ ర్యాలీని 80 ఫీట్ రోడ్డు లో ప్రారంభించిన బజరంగబలి, విశ్వ హిందూ పరిషత్ వారికి ధన్యవాదా లన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర రావు, ఆర్ఎస్ఎస్ సభ్యులబృందం, గణేష్ గురూజీ, పూడి తిరుపతి రావు, ఇతర బిజెపి, కూటమి, జనసేన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. జిల్లా బిజెపి అధికార బృందం, ఆధ్యాత్మిక బృందం, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, కూటమి బృందం అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనారిటీస్ థాంక్యూ సీఎం




**శ్రీకాకుళం, మే 22, మేజర్‌న్యూస్:** క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫారం ఆధ్వర్యంలో ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ ని క్రిస్టియన్ పాస్టర్, పెద్దలు శ్రీకాకుళం లో మర్యాదపూర్వకంగా కలుసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటామి ప్రభుత్వంలో క్రిస్టియన్ మైనారిటీ ని కూడా జ్ఞాపకం చేసుకుని మంత్రి లోకేష్ పాదయాత్రలో క్రైస్తవ పాస్టర్స్ కి పెద్దలకి ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ హామీలో ఒకేసారి ఏడు మాసాల35000 వేతనము అందించిన క్రైస్తవ మైనారిటీలు ఎప్పుడు కూడా దేవునికి వారి పట్ల మేలు చేసిన వారిని ఎన్నడు మరిచిపోరని థాంక్యూ సీఎం కార్యక్రమం లో ద్వారా ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు ధన్యవాదములు దైవ ఆశీర్వాదాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కి ఆశీర్వాద సత్కారం చేసి గౌరవించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శామ్యూల్ అరుణ్ కుమార్, బ్రదర్ అసిర్ కుమార్ డాక్టర్ ప్రత్తిపాటి ప్రసాద్, టెక్కలి రామారావు ,జాన్ పీటర్ తమ్మినేడిపేట ఇస్సాకు ,ప్రేమ్ కుమార్ కృష్ణ ,బోరును ,అబ్రహాము హోయనీ బాబు ,అన్నపు ఆనంద్ పౌల్ ,సాంబమూర్తి ,అహరోన్ రాజ్ గౌతమ్ ,అనంతు జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు.

## రేషన్ డోర్ డెలివరీ పట్ల రాజకీయ కుట్రలు

### – మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు ధ్వజం



**దేవరాపల్లి, మే 22, మేజర్‌న్యూస్:** పేద ప్రజల అవస్థలను తొలగిస్తూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇంటి వద్దకే రేషన్ వ్యవస్థను కూటమి ప్రభుత్వ కక్ష పూరితంగా రద్దు చేయడం అత్యంత దారుణమని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు బూడి ముత్యాల నాయుడు విమర్శించారు. ఈ మేరకు దేవరాపల్లి మండలం తారువలో గురువారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. మాజీ సీఎం వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రవేశ పెట్టారనే రాజకీయ దురుద్దేశ్యంతో పేదల ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేస్తున్న ఎండీయూల వ్యవస్థను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకోడం సరికాదన్నారు. పేద ప్రజలు పనులు మానుకొని రోజంతా రేషన్ డిపోల దగ్గర క్యూలైన్లో పడిగాపులు కాస్తూ అవస్థలు పడకుండా ఉండాలని మాజీ సీఎం జగన్ ప్రవేశ పెట్టిన విప్లవాత్మక ఎండీయూ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇంటి వద్దకే రేషన్ అందిస్తూ సేవలందిస్తున్న వ్యవస్థను ఆర్థిక భారంగా చిత్రీకరించి నిలిపివేయడం పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమేనన్నారు. రేషన్ డిపోల ద్వారా పాత పాత పద్ధతిలోనే రేషన్ పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేషన్ కోసం ప్రజలు మరలా అష్టకష్టాలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కోసం రోజు కూలి మానుకోవాల్సిన దుస్థితి దాపరిస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా అత్యంత పారదర్శకంగా పేదలకు నిత్యవసర సరుకులు అందిస్తున్న ఎండీయూ వ్యవస్థ పట్ల కూటమి ప్రభుత్వం ఎందుకు అంత కర్కశంగా వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదన్నారు. గ్రామాల్లో మహిళలతో పాటు గిరిజన శివారు గ్రామాల ప్రజలు రేషన్ డిపోల వద్ద నిరీక్షణ చేయాల్సి వస్తుందని అని ఆయన ద్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదు సరికదా పెట్టివి అని ద్విజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదు సరికదా.. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో పాటు సేవలను రద్దు చేస్తూ నిర్ణయాలు తీసుకోవడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో వేలాది మంది ఎండీయూ ఆపరేటర్లు, సహాయకులు రోడ్డు పడతున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా కూచిపూడి భరతనాట్యం పై అవగాహన



**అచ్చుతాపురం, మే 22, మేజర్‌న్యూస్:** గురువారం అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో నేటికీ 24వ రోజుగా కొనసాగుతున్న విజ్ఞాన వేసవి శిబిరాలు జరుగుచున్నవి .25 రోజు ఓరియంటేషన్ ప్రోగ్రాం కు విచ్చేసిన విద్యార్థులకు రిసోర్స్ పర్సంగా విచ్చేసిన శ్రీమతి తులసి మేడం గారు ఈమె కూచిపూడి భరతనాట్యం డాన్స్ మాస్టర్ గామంచి గుర్తింపు పొందిన గ్రహీత వేసవి సెలవుల్లో ప్రత్యేక క్లాసులుగా ప్రైవేటు స్కూల్లోఈమె విద్యార్థులకు డాన్స్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది రవీంద్ర విద్యాలయం నుండి వచ్చిన విద్యార్థులకు భరతనాట్యం కూచిపూడి డాన్స్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నారు తదుపరి ఆమె మాట్లాడుతూ నాట్యం అనేది ఒక గొప్ప కళ ఎందర ఎందరో మహానీయులు మహా యువతులు కూడా నృత్య కళ కాలుగా గొప్ప గొప్ప స్థాయిల్లో పేరుపొందిందారుఅలాగే మీరు కూడాఇటువంటి నాట్య కళా రంగంలోరావాలి వచ్చి నేర్చుకోవాలి పట్టుదలతో నేర్చుకున్నట్లయితే ఎంతటి కష్టమైనా కూచిపూడి భరతనాట్యం వంటి కళారంగాన్ని ముందుకు తీసుకెళ్లవచ్చు అని ఆమె 1 విద్యార్థులకు వివరించారు అనంతరం స్థానిక లైబ్రేరియన్ డి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

### విశాఖ ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులను

# తక్షణం విధుల్లోకి తీసుకోవాలి

### : సిఐటియు ఆర్ రాము




**అచ్యుతాపురం, మే 22, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఈనెల 20వ తేదీ నుండి జరుగుతున్న సమ్మెకు మద్దతుగా ఈరోజు అచ్యుతాపురం జంక్షన్ విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు మద్దతుగా ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాడి 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడం కోసం అనేక కుట్రలు చేస్తుంది స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేసిన కార్మికులను కార్మిక చట్టాలను ఉల్లంఘించి 4000 మందిని తొలగించింది మరో 2600 మందిని స్టీల్ యాజమాన్యం ప్రయత్నాలు చేపడుతుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు స్టీల్ ప్లాంట్ ను పరిరక్షిస్తామని పోరాటాల్లో పాల్గొని హామీ ఇచ్చింది అధికారం వచ్చిన తర్వాత స్టీల్ ప్లాంట్ రక్షించకపోగా మరింత వేగంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేసే విధంగా ఉద్యోగులను, కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తున్నది పైగా పోలీసులతో తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నది ఇటువంటి విధానాలను కూటమి ప్రభుత్వం మానుకొని స్టీల్ ప్లాంట్ ను రక్షించి తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరంపూడి. రమణ, రంగాల. మాధవరావు ,సన్యాసిరావు, శివకోటి. శివ .పూడి.చందు, సీ రా.సంజీవరావు పాల్గొన్నారు.

## ఘనంగా మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం



**అచ్యుతాపురం, మే 22, మేజర్‌న్యూస్:** గురువారం భోగాపురం గ్రామంలో వెలిసియున్న శ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవానికి అమ్మవారిని దర్శించుకోవడానికి విచ్చేసిన భక్తులకి అదే గ్రామానికి చెందిన యువకులు చీపురుపల్లి రాము లాలం అనిల్ ఆధ్వర్యంలో భక్తులకి పులిహోర ప్రశాదాన్ని పంపిణీ చేశారు వక్షణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామ సర్పంచ్ లాలం లక్ష్మి పైడ్రాజు , గ్రామ కమిటీ సభ్యులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశారు భక్తులు వేకువ జాము నుండే అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చారు ఉదయం నుంచి ఆలయంలో అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో వేదమంత్రాలతో వచ్చిన భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో గండి శ్రీను చుక్క శేషు కే పెటేల్ అనిమరెడ్డి రాము కె సోము నాయుడు డి ప్రకాష్ జి లక్ష్మణ్ ఎల్ రమణ ఆర్ ప్రసాద్ కె సుధీర్ కే శేఖర్ ఎల్ కోటేశ్వరరావు భక్తులు యువకులు పాల్గొన్నారు.

## నేడు పరవాడలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్

**పరవాడ, మే 22, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులకు అందజేస్తారని తెలిపారు. ప్రజా దర్బార్లో దరఖాస్తు చేసే వారు తప్పనిసరిగా తమ ఆధార్ నెంబర్లు సెల్ఫోన్ నెంబర్లు నమోదు చేయవలసి ఉందని అన్నారు ఈ అవకాశాన్ని పరవాడ మండలంలోని ప్రజల వినియోగించుకోవాలని కోరారు.

## నీటి సంఘాల రైతులతో ఎమ్మెల్యే సమస్యలపై ముఖాముఖి




**అచ్యుతాపురం, మే 22, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎలమంచిలి నియోజవర్గంలో ఉన్న నీటి సంఘాలు. రైతులు.పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎలమంచిలి నియోజక వర్గం లో భవిష్యత్తులో కొన్ని సంవత్సరాల వరకు త్రాగునీరు సాగునీరు కాలువలు చెరువులు డ్రైనేజీలు అభివృద్ధి కొరకు సంబంధించిన నీటి సంఘాలు. సమీక్ష నిర్వహించారు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. యలమంచిలి ప్రజల చిరకాల కోరికను యూనాద్రి కాలువ అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం యాదాద్రి కాలువ అభివృద్ధి పనులు చేపడతామని చెప్పి అది కాగితాలకే పరిమితం అయిందని తెలిపారు. ఎలమంచిలి నియోజకవర్గ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ అందిస్తున్నామని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా అది తెలియజేస్తే ప్రభుత్వం దూసుకు తీసుకెళ్లానని ఎమ్మెల్యే తెలిపారు మరియు నీటి సంఘాలు మీటింగ్ రెండు నెలలకి ఒకసారి జనసేన పార్టీ కార్యాలయంలో జరుగుతుందని ఆయన అన్నారు...

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కోటబొమ్మాళి, మే 22, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోగల అన్ని గ్రామాలలో గల హను మాన్, శ్రీరామ మందిరాల్లో భక్తులు ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం దంత, చీపుర్లపాడు, ఊడికల పాడు, భగీరథపురం, కురుడు, లఖందిడ్డి, గంగారాం, యలమంచిలి, రాయి పాడు, నూకపేట, హరిశ్చంద్రపురం, నిమ్మాడ, జర్జంగి తదితర గ్రామాల్లో గల హనుమాన్ ఆలయాల్లో భక్తులు అరటి గెలలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి తీర్థప్రసాధం స్వీకరించారు. దంత, చీపుర్లపాడు తదితర గ్రామాల్లో అంజనేయ ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## స్వర్ణ పంచాయితీ ఇంటింటి సర్వే..

**- పంచాయతీ సిబ్బందికి గృహ యజమానులు సహకరించాలి.**

**- ఈఓ : పి.ద్రాక్షయిణి**



**నరసన్నపేట, మే 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ శాశ్వత గృహ యజమానులు అందరూ గ్రామ పంచాయతీ నిర్వహించే గృహ సర్వేకు సహకరించవలసిందిగా మేజర్ పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పల్లి ద్రాక్షాయిని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుసారము 23వ తేదీ నుండి స్వర్ణ పంచాయతి కార్యక్రమంలో భాగంగా ఇంటి పన్నులను ఆన్లైన్ చేయుటకు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతి గృహాన్ని సందర్శిస్తారని, సిబ్బందికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సిబ్బంది ఇంటింట సర్వే నిర్వహించే సమయంలో గృహ యజమాని ఆధార్ కార్డ్ ఫోన్ నెంబర్ సేకరిస్తారని, గృహ యజమానులందరూ పై విషయాన్ని గమనించాలని సూచించారు. శుక్రవారం నుండి మేజర్ పంచాయతీ అన్ని వీధులలో గృహ సర్వే నిర్వహిస్తామని ఆమె ఓ ప్రకటనలో తెలియజేశారు.

## పరవాడలో ఘనంగా హనుమాన్ జయంతి



**పరవాడ, మే 22, మేజర్‌న్యూస్:** గ్రామంలో హనుమాన్ జయంతి పర్వదిన సందర్భంగా పరవాడ సినిమాహాల్ జంక్షన్ వద్ద, సబ్ స్టేషన్ వద్ద ఆంజనేయస్వామి దేవాలయం లో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దైవ దర్శనం చేసుకున్నారు.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ, అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశనిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి హనుమ సొంతమని వ్యాఖ్యానించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మాజీ ఆర్ ఇ సి ఎస్ చైర్మన్ చల్ల కనకరావు, పైల రాధ కృష్ణ, 10 వ వార్డు మెంబెర్ పైల అప్పలనాయుడు, గండి సత్తిబాబు, గండి శ్రీను, రెడ్డి నగేష్, బొద్దపు అయ్యబాబు, గణేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లీగల్ సైబర్ సిండికేట్ పై జిల్లా పోలీసులు దాడి

- **అచ్యుతాపురంలో రెండేళ్లగా ఫేక్ కాల్ సెంటర్ నిర్వహణ**
- **నెలకు 15 నుంచి 20 కోట్లు ఆన్లైన్ ఫ్రాడ్స్**
- **మూడు భవనాల్లో దాడులు. 33 మంది నిందితులు అరెస్టు**
- **జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, మే 22, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అచ్యుతాపురం కేంద్రంగా రెండేళ్లుగా నిర్వహిస్తున్న ఫేక్ కాల్ సెంటర్, అంతర్జాతీయ ఇల్లీగల్ సైబర్ సిండికేట్ పై జిల్లా పోలీసులు మంగళవారం సాయంత్రం 7 గంటలకు దాడులు నిర్వహించి 33 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నామని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని భోగాపురం వద్ద చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని అందిన సమాచారం మేరకు జిల్లా పోలీసులు రామన్నపాలెం, ఎదురువాడ, కుమారపురం తదితర మూడు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి 30 పురుషులు, 3 మహిళలు వెరసి 33 మందిని అరెస్టు చేశారని తెలిపారు. అచ్యుతాపురం కేంద్రంగా గత రెండేళ్లుగా ఫేక్ కాల్ సెంటర్ నిర్వహిస్తూ యూఎస్ సిటిజన్స్ ను టార్గెట్ చేస్తూ నెలకు రూ.15 నుంచి 20 కోట్ల రూపాయల వరకు ఆన్లైన్ లో మోసాలను చేస్తున్నారని అన్నారు. నార్త్ ఇండియన్స్ ను ఉద్యోగస్తులుగా నియమించుకుని ప్రతి ఉద్యోగికి అమెరికన్లతో ఏ విధంగా మాట్లాడాలో, ఎలా మోసాగించాలో కూడా ట్రెనింగ్ ఇచ్చి ఆన్లైన్ మోసాలు చేస్తున్నారని అన్నారు. వీరికి ట్రెనింగ్ కోసం మిగిలిన రెండు భవనాలను వినియోగిస్తూ మరోక దానిలో రెసిడెన్స్ నిర్వహిస్తున్నారని అన్నారు. మొదట ఫోన్ డైలర్స్ కొంతమంది మాయ మాటలతో మోసం చేయడం తర్వాత బ్యాంకర్లు స్థాయిలో మరి కొంతమంది ఫోరెన్ ట్రేడ్ సెంటర్ నిర్వాహకులు వలే మాట్లాడి భయభ్రాంతులకు గురుచేసి తదుపరి ఆన్లైన్ ద్వారా మని లాండరింగ్ చేస్తున్నారని అన్నారు.ఈ కేసు విషయంలో రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్, సీఐడీ, కేంద్ర ప్రభుత్వ బలగాలు పూర్తి సహకారాలు అందిస్తున్నాయని అన్నారు. అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఈ కేసు దర్యాప్తులో భాగం పంచుకున్న పరవాడ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, అచ్యుతాపురం ఎస్.హెచ్.ఓ ఎన్.గణేష్, ఐ.టి కోర్ ఎస్సై సురేష్ బాబు, ఇతర జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు.

సూర్య

శుక్రవారం 23 మే 2025

## ఏసీబీ వలలో తూనికలు కొలతలు అధికారి శ్రీధర్



**పలాస, మే 22, మేజర్‌న్యూస్:** పలాస తూనికలు కొలతల అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న వి.శ్రీధర్ వ్యాపారుల నుంచి రూ.లక్షల్లో డబ్బులు వసూళ్లు చేయడమే కాకుండా వారిని ఏళ్లతరబడి అనుమతి పత్రాలు ఇచ్చేందుకు తిప్పుతున్నారు.దీనిపై వ్యాపారులు విసుగు చెందివి ఏసీబీ అధికారులను ఆశ్రయించరు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిదిలో పాతపట్నం, నరసన్నపేట నుంచి ఇటు ఇచ్ఛాపురం వరకూ పలు మండలాలు ఉన్నాయి.వేలాది మంది వ్యాపారులు ఇక్కడి కార్యాలయం పరిధిలోకి వస్తారు.వారి వద్ద ఉన్న విద్యుత్ కాటాలకు ప్రతీ ఏటా కొత్తగా సీళ్లు వేయాయాల్సి ఉంది. దీనికోసం ప్రభుత్వం రూ.300 ఒక్కో కాటాకు రుసుం వసూళ్లు చేస్తుంది.దీనికి కాశీబుగ్గ తూనికలు కొలతలశాఖ అధికారులు సీళ్లు వేసి వారికి నిరభ్యంతర పత్రాలు ఇవ్వాల్సి ఉంది.అయితే స్థానిక తూనికలు కొలతల అధికారి శ్రీధర్ మాత్రం ప్రభుత్వం నిర్దేశించిన ధరతో పాటు అదనంగా ఒక్కో కాటాకు 4 వందలు రూపాయలు డిమాండ్ చేసారు. దీంతో పాటుగా ఆయనకు నచ్చని వారి కాలాలకు అనుమతి పత్రాలు ఏడాదిన్నరగా తిప్పుతూ వారికి ఇబ్బందులకు గురిచేస్తున్నారు.దీనిపై ప్రశ్నించినా సమాధానం ఇవ్వకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా వారి పట్ల వ్యవహరించారు. ఎన్నిమార్లో ఆయన్ను నిలదీసినా దిక్కున్నచోటు చెప్పుకోవాలని వారి పట్ల చులకనగా చూడడంతో ఆయనపై ఏసీబీ అధికారులకు నేరుగా ఫిర్యాదు చేసారు. మొత్తం తూకాల సీళ్లన్నీ స్థానికంగా ఉన్న వాటిని రిపేర్లు చేసే సిబ్బంది చూస్తుంటారు. వారి ద్వారా నగదును అదనంగా సేకరించినట్లు ఆయనపై అభియోగాలు ఉన్నాయి.మొత్తం డివిజన్ పరిధిలో 415 మంది వ్యాపారుల వద్ద రూ.1.78 లక్షలు వసూళ్లు చేయగా ఏసీబీ అధికారలు తూనికలు కొలతలు కార్యాలయంపై దాడి చేసి మొత్తం నగదు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఏసీబీ నిబంధనల ప్రకారం చేయాల్సిన వ్యవహారానంతా నిర్వహించి ఆయనతో పాటు బాధితుల ను నుంచి వాంగ్మూలం తీసుకొన్నారు.నగదుతో పట్టుబడిన తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీధర్ ను విశాఖపట్నం ఏసీబీ కోర్టులో శుక్రవారం హాజరు పరుస్తున్నట్లు డీఎస్సీ రమణమూర్తి తెలిపారు.దాడుల్లో సీఐ భాస్కరరావు ఉన్నారు.నగదుతో పట్టుబడిన తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీధర్ ను విశాఖపట్నం ఏసీబీ కోర్టులో శుక్రవారం హాజరు పరుస్తున్నట్లు డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.దాడుల్లో సిఐ భాస్కరరావు. సిబ్బంది ఉన్నారు. ప్రభుత్వ అధికారులు నేరప్రవృత్తి మానుకోవాలి. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి. ప్రభుత్వ అధికారులు నేరప్రవృత్తిని మానుకోవాలని ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి కోరారు.అవినీతికి ఎవరు పాల్పడినా కఠినంగా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు.చిన్న వ్యాపారుల నుంచి కూడా అదనంగా ఒక్కో తూకం యంత్రానికి రూ.400 వసూళ్లు చేయడం దారుణమన్నారు.సంబంధిత కాటాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాల్సి ఉండగా గత ఏడాది అక్టోబరు నెల నుంచి పెండింగ్లో ఉంచారన్నారు.మొత్తం 445 మందికి చెందిన కాటాలకు డబ్బులు ఏక మొత్తంలో తీసుకుంటుండగా తూనికలు కొలతలు అధికారి శ్రీధర్ ను పట్టుకున్నామన్నారు.ఈయనపై గత నేర చరిత్ర కూడా పరిశీలిస్తున్నామని,ఇంకా ఏమైనా నేరాలకు పాల్పడింది లేదోనని సూక్ష్మ పరిశీలన చేస్తున్నామన్నారు.ప్రజలు కూడా స్వచ్ఛందంగా అవినీతికి పాల్పడిన వారిపై ఫిర్యాదులు చేస్తే వారి పేర్లు బయటకు రాకుండా గోప్యంగా ఉంచడం జరుగుతుందని దాడులు చేసి అవినీతి పరుల ఆట కట్టిస్తామని స్పష్టం చేసారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి



**ఆమదాలవలస, మే 22, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస (శ్రీకాకుళం రోడ్డు) రైల్వేస్టేషన్ పరిదిలో బమ్మిడివాని పేట రైల్వేగేటు సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొని వృద్ధుడు మృతిచెందినట్లు జీఆర్పీ ఎస్ఐ మధుసూధనరావు గురువారం తెలిపారు. మృతుడు శ్రీకాకుళం మండలం తండేవలస గ్రామానికి చెందిన బి.మల్లేష్ (79) గుర్తించినట్లు చెప్పారు. రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రి తరలించి, కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## అక్రమ కలప తరలింపును అరికట్టాలి



**బాడంగి, మే 22, మేజర్‌న్యూస్:** అక్రమంగా కలపను గురువారం మిట్ట మధ్యాహ్నం పాల్తేరు కోటిపల్లి మీదుగా కొంతమంది ట్రాక్టర్ల తో తరలించారు ఈ అక్రమ కలప తరలింపును అధికారులు అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు ఒకపక్క ప్రభుత్వాలు పచ్చని చెట్లు పెంచాలని చెపుతుంటే మరో ప్రక్క వ్యాపారస్తులు అక్రమంగా చెట్లు నరుక్కుంటూ పోతున్నారు అని ఇటువంటి అక్రమ కలప రావాణా ను అధికారులు అడ్డుకోవాలని ప్రజలు ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

## తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి



**విజయనగరం కార్పోరేషన్, మే 22, మేజర్‌న్యూస్:** తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు సూచించారు. వార్డు పర్యటనలో భాగంగా ఈరోజు మయూరి జంక్షన్ నుండి ప్రారంభమై స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. నాగోజీపేట, తోటపాలెం తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ జీవీ రంగారావు తో కలిసి ఆయన పర్యటించారు. కొన్నిచోట్ల పైప్ లైన్ లీకేజీలను గుర్తించి, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ సచివాలయ కార్యదర్శులను మందలిస్తూ ఇకనుండి పైప్ లైన్ లీకేజీలు గుర్తిస్తే శ్రీముఖాలు జారీ చేస్తామని స్పష్టం చేశారు. అలాగే ఖాళీ స్థలాలలో చెత్తాచెదారాలు పడి ఉండడాన్ని గమనించి సిబ్బందిని మందలించారు. తక్షణమే స్థల యజమానులకు నోటీసులు జారీచేయాలని ఖాళీ స్థలాల పన్నులను వెంటనే చెల్లించేలా వారిపై ఒత్తిడి తేవాలని చెప్పారు. వార్డు పర్యటన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో వార్డు పర్యటన చేపడుతున్నామన్నారు. ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పన్నులు సకాలంలో చెల్లించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కరించగలిగామని, తమ హయాంలో అభివృద్ధి జరగడం ఆనందంగా ఉందన్నారు. కొద్దిపాటి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన పాలన అందించే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యవతి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పిల్లలు లేని దంపతులు వైద్యుల సలహా తీసుకోవాలి



**కే కోటపాడు, మే 22, మేజర్‌న్యూస్:** పిల్లలు లేని దంపతులు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు కోరారు. గురువారం మండల కేంద్రం కే కోటపాడులో సంతాన సాఫల్య కేంద్రం లక్ష్మీ క్లినిక్ ను ఆయన ప్రారంభించారు. క్లినిక్ నిర్వాహకరాలు సంతాన సాఫల్య నిపుణురాలు డా. రోజా రాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కూడా సంతానం లేని దంపతులకు మెరుగైన సంతాన సాఫల్య విధానాలను అమలు చేస్తామని పిల్లలు లేని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రోజా రాణి కోరారు. తిరుమల పోలి క్లినిక్ వైద్యులు డాక్టర్ ఎ.రామారావు, తెలుగుదేశం నాయకులు కన్నూరు సూర్యనారాయణ డోకల నరసింహమూర్తి పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**లక్కవరపుకోట, మే 22, మేజర్‌న్యూస్:** హిందువుల ఆరాధ్య దైవం శ్రీ సీతారాముల అమితమైన ప్రియ భక్తుడు రామాయణంలో ఒక ముఖ్యమైన వ్యక్తి గా పరిగణించబడిన హనుమంతుని జయంతి వేడుకలు గురువారం ఆంజనేయ స్వామి భక్తుల ఘనంగా నిర్వహించారు మండలంలో గల అన్ని ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ఉదయం నుంచి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కొన్ని గ్రామాల్లో అన్న సమారాధన కార్యక్రమాలు మధ్యాహ్నము ఏర్పాటు చేశారు ఎల్ కోట మండల కేంద్రంలో మండలంలోని అత్యంత ఎత్తైన అంజనేయ స్వామి విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహాలు ఉండటం వల్ల హనుమాన్ జయంతి అన్ని గ్రామాలలో జరిగింది కాసాపేట గ్రామంలోని కోతలువానిపాలెంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో వేద పండితులు సాయినాన్న ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి కోళ్ల అప్పల రాంప్రసాద్ అలాగే సర్పంచ్ భూపతి నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కేసరి అంజనాదేవికి వాయుదేవుని వరం వల్ల పుట్టిన హనుమంతుడు అమితమైన జ్ఞానం ధైర్యం తెగువ గల ఆంజనేయుడు శ్రీ రామునికి రామాయణ కథలో అందుకే అనుమంతుడు ప్రత్యేకమైన గౌరవం ఇవ్వబడిందని ఆంజనేయ స్వామి సహాయం లేకుండా శ్రీరాముడు రావణాసురుని వధించి సీతమ్మను అయోధ్యకు తీసుకు వచ్చి ఉండేవాడు కాదేమో అన్నంత గొప్ప వ్యక్తిత్వం వున్నా ఆంజనేయస్వామి అంటే హిందువుల కు అమితమైన ఇష్టం భక్తి భయం బాధలు వున్నప్పుడు ఆంజనేయున్ని స్మరిస్తే పూజిస్తే ధైర్యం చేకూరి భాదలు తొలగి పోతాయానే ప్రగాఢ నమ్మకం భక్తుల్లో ఎల్లప్పుడూ ఉంటుంది చిన్న పిల్లలు దగ్గర నుంచి ముసలి వారి వరకు ఆంజనేయుని రూపాన్ని అతని సహాసాన్ని కథలు రూపం లో వినడానికి చూడడానికి ఎంతో ఇష్టపడతారు రామాయణం జరిగి ఎన్నో వందల ఏళ్ళు గడిచినా ఇప్పటికి ఆంజనేయ స్వామి సజీవుడిగా హిమాలయాల్లో ఉండి రామ భక్తుల్ని తనను నమ్మిన వారిని కాపాడ్తుతున్నారు అని భక్తులు విశ్వాసం

## హనుమాన్ జయంతి ర్యాలీలో పాల్గొన్న సిరి సహస్ర (సిరమ్మ)



**విజయనగరం టౌన్, మే 22, మేజర్‌న్యూస్:** ఈరోజు విజయనగరం టౌన్ లో బొంకుల దిబ్బ , కోట ఎదురుగా హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా జరుగు హనుమాన్ జయంతి ర్యాలీ లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వై.యస్.ఆర్.సి.పి. జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త శ్రీ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను ) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) పాల్గొన్నారు. హిందూ ధర్మ రక్షా సమితి సభ్యులు సిరమ్మకు ఘనస్వాగతం పలికారు. తదుపరి ఆమె ర్యాలీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత హనుమాన్ చాలీసా తప్పనిసరిగా రోజూ చదవాలన్నారు... భారతదేశ గొప్పతనం దాని లోనే ఉందన్నారు.. సనాతన ధర్మ విశిష్టత ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని కోరారు... హిందూ ధర్మ రక్షా సమితి సభ్యులు చేసిన ఈ మహత్తరమైన ర్యాలీకి అభినందనలు తెలిపారు.

## పోలీస్ కస్టడికి ఉగ్ర నిందితులు



**విజయనగరం బ్యూరో, మే 22, మేజర్‌న్యూస్:** విజయనగరం ఉగ్ర కుట్ర కేసులో నిందితులిద్దరికీ ఏడు రోజులపాటు పోలీసు కస్టడీ ఇస్తూ విజయనగరం అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయనగరానికి చెందిన సిరాజ్ ఉగ్ర కుట్ర పోలీసులకు దొరికిపోయిన సంగతి తెలిసిందే. సిరాజ్ తో పాటు సికింద్రాబాద్ కు చెందిన సమీర్ ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరు ఇరువురిని న్యాయస్థానములు రిమాండ్ నిమిత్తం హాజరు పరిచారు. ఈ కేసులో దర్యాప్తులో భాగంగా ఇరువురిని కూడా తమ కస్టడీ ఇవ్వాలని కోరుతూ పోలీసులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ విచారించిన న్యాయస్థానం ఇరువురిని కూడా ఏడు రోజులు పాటు పోలీసులకు కస్టడీ విధిస్తూ ఆదేశాలు ఇచ్చారు. అయితే ఏడు రోజులు కూడా ఇరువురు నిందితులను సాధారణ రీతిలోనే విచారణ చేయాలని ఎలాంటి అమానుష చర్యలకు తావివ్వకూడదని న్యాయస్థానం పేర్కొంది. అదేవిధంగా కస్టడీకి తీసుకోవడానికి ముందు కస్టడీ పూర్తయిన తర్వాత కూడా వైద్య పరీక్షలు నిర్వహించి తదుపరి తమ ముందు హాజరు పరచాలని న్యాయస్థానం పేర్కొంది.

## ఈ 26వ తేదీలోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలి



**విజయనగరం కార్పోరేషన్, మే 22, మేజర్‌న్యూస్:** ఈనెల 26వ తేదీలోగా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేవిధంగా పర్యవేక్షించాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు ఈరోజు గుంకలాం, కొండకరకం ప్రాంతాలలో గృహ నిర్మాణ సంస్థ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఎంత మేర ఇళ్ల నిర్మాణాలు జరిగాయి, స్లాబ్ వరకు వచ్చిన ఇల్లు ఎన్ని వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించి ప్రభుత్వ లక్ష్యాన్ని అధిగమించాలని సిబ్బందికి ఆదేశించారు. త్వరలో జరగనున్న గృహప్రవేశాలకు సిద్ధం చేయించాలని చెప్పారు. అనంతరం కే ఎల్. పురం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పేదల ఇళ్ళ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల నిర్మాణాలు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఇందుకోసం ప్రతి లబ్ధిదారులకు అదనంగా 50 వేల రూపాయలను ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు ఆర్థిక సాయం అందించనున్నదని తెలిపారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్లను పూర్తి చేయించేందుకు లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఇకపై ఇళ్ళ నిర్మాణాల విషయంలో ప్రతిరోజు సమావేశాలు నిర్వహించి పనులు పూర్తయ్యేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. వివిధ దశలలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను పూర్తిచేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ పి.డి. జి. మురళీమోహన్, డిఈ జివి రంగారావు, ఏఈ కె. రామకృష్ణ పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు అధిక ప్రాధాన్యత

**: డిప్యూటీ డైరెక్టర్ రామానందం..**



**చింతపల్లి, మే 22, మేజర్‌న్యూస్:** మలేరియా నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎన్ వి బీ డీ సీ పీ డిప్యూటీ డైరెక్టర్ రామనందం అన్నారు. బుధవారం చింతపల్లి మండ లంలో పర్యటించిన ఆయన స్థానిక ఏరియా ఆస్పత్రి, లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం చెరుకుంపాకలు గ్రామంలో జరుగుతున్న దోమల మందు పిచికారి(స్ప్రేయింగ్ )పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు దోమల వల్ల కలిగే వ్యాధులను నియంత్రిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రధానంగా మలేరియా నిర్మూలనకు చర్యలు చేపట్టింద న్నారు. గిరిజన ప్రాంతంలో మలేరియా కేసులను సకాలంలో గుర్తించడం జరుగుతుంద న్నారు. వ్యాధి సోకిన వెంటనే వ్యాధిగ్రస్తు లకు చికిత్స అందిస్తున్నామన్నారు. గ్రామ స్థాయిలోనే మలేరియాను గుర్తించేందుకు ఆశా కార్యకర్తల వద్ద వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచామన్నారు. గత ఏడాది మలేరియా కేసులు నమోదైన గ్రామాల్లో దోమల మందు మొదటి విడత పిచికారి (స్ప్రేయింగ్) పనులు జరుగుతున్నాయన్నారు . రెండో విడతలో ప్రతి గ్రామంలోనూ దోమల మందు పిచికారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు.ప్రజలు దోమ తెరలు వినియోగించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంపై వైద్య ఆరోగ్యశాఖ, మలేరియా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రధానంగా గృహాలు, వీధుల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాల న్నారు. ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆస్పత్రిల్లో మలేరియా రోగులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలన్నారు. జ్వరబాధితులకు సకాలంలో రక్త పరీక్ష చేయడం, వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే చికిత్స ప్రారంబించాలన్నారు. మలేరియా నిర్మూల నకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంది సమన్వయం తో పని చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా మలేరియా అధికారిణి (జీఎంవో) తులసి, ఏ ఎం వో సి హెచ్ సత్యనారయణ, సబ్ యూనిట్ అధికారులు తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సలహామండలిలో సభ్యునిగా నియమితులు కావడం హర్షణీయం

**– మండల కో ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లి**



**చింతపల్లి, మే 22, మేజర్‌న్యూస్:** ఆంధ్ర పదేశ్ గిరిజన సలహామండలిని పునర్నియ మిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజును సలహా మండలి సభ్యునిగా నియ మించడం హర్షణీయమని స్థానిక మండల కోఆప్షన సభ్యుడు. షేక్ నాజర్ వల్లి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పునర్ నియమించిన గిరిజన సలహా మండలి లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చైర్మన్ గా ఉండే గిరిజన సలహా మండలి లో పాలకొండ, కురుపాం, రంప–చోడవరం ,పోలవరం, అరకు శాసనసభ్యులతో పాటు పాడేరు శాసనసభ్యుని కి చోటుదక్కడం హర్షణీయం అన్నారు. గిరిజనుల సమస్య లపై కమిటీలో మాట్లాడేందుకు అవకాశం,పాడేరు శాసనస భ్యునికి లభించడం సంతోషక రమన్నారు. గిరిజన సలహా మండలి సభ్యునిగా నియమి తులైన విశ్వేశ్వర రాజుకు ఈ సందర్భంగా పత్రికా ముఖంగా శు భాకాంక్షలు తెలియ జేస్తు న్నట్లు ఆయన తెలిపారు.

## ‘జీవవైవిధ్య రక్షక్’ అవార్డు అందుకున్న గిరిజన వికాస్ కార్యదర్శి సత్యనారాయణ




**చింతపల్లి, మే 22, మేజర్‌న్యూస్:** గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ( జి వి వి ఎస్)కార్యదర్శి ఎన్. వి సత్యనారాయణ ఎపి డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు, ఆంధ్రప్రదేశ్ వారి ‘జీవవైవిధ్య రక్షక్’ అవార్డును అందుకున్నారు. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా జరిగిన ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవ వేడుకల్లో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎపి బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ ఎన్. విజయ్ కుమార్, ఎపి బయో డైవర్సిటీ బోర్డు మెంబర్ సెక్రటరీ రామకృష్ణ, అటవీ శాఖ ఉన్న తాధికారులు సత్యనారాయణను శాలువ కప్పి,జ్ఞాపికతో అవార్డును బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను కొనియాడారు.గిరిజన వికాస్ సంస్థ వ్యవస్థాపకులైన ఎన్. సత్య నారాయణ గత రెండు దశాబ్దాలుగా జి.కె. వీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాల గ్రామాల్లో జీవవైవిధ్య పరిరక్షణ, గిరిజనుల జీవనో పాధులు, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ విశేషంగా కృషి చేస్తున్నారు. గిరిజన రైతులను సహజ వ్యవసాయం, సేంద్రీయ పద్ధతులు అనుసరించేందుకు శిక్షణలు, ఆర్థిక సహాయం, వివిధ రకాల ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా జీవవైవిధ్య పరిరక్షణకు కృషి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు తనను ‘జీవవైవిధ్య రక్షక్’ అవార్డు అందుకోవడంపై గిరిజన వికాస్ సంస్థ కార్యదర్శి సత్యనారాయణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ గుర్తింపు తమ సంస్థ పరిధిలో గిరిజనుల జీవనోపాధులు మరియు జీవవైవిధ్య రక్షణ కోసం పాటు పడుతున్న ప్రతి ఒక్కరికి లభించిన గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు. అలాగే తమ సంస్థ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ గౌరవం దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## రుపే పవర్డ్ క్యాష్‌బ్యాక్ క్రెడిట్ కార్డ్ విడుదల

**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ మరియు ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ కు చెందిన ప్రముఖ క్రెడిట్–l ఫస్ట్ యుపిఐ ప్లాట్‌ఫామ్ అయిన సూపర్.మనీ, ఈరోజు తమ కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ ఎల్ యాక్సిస్ బ్యాంక్ సూపర్.మనీ రుపే క్రెడిట్ కార్డ్‌ను విడుదల చేశాయి. ఈ క్రెడిట్ కార్డ్ భారతదేశం నుండి గ్లోబల్ కార్డ్ చెల్లింపు నెట్‌వర్క్ అయిన రుపేలో అందుబాటులో ఉంది.

ఇది వినియోగదారులకు ఉత్తమ బహుమతులు మరియు సౌలభ్యాన్ని అందిస్తుంది. డిజిటల్‌గా మరియు భౌతికంగా అందుబాటులో ఉన్న కొత్త రుపే క్రెడిట్ కార్డ్, యుపిఐ, కార్డ్ పిఓఎస్ టెర్మినల్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు ఏటిఎంల ద్వారా సౌకర్యవంతమైన లావాదేవీలకు మద్దతు ఇస్తుంది. ఈ క్రెడిట్ కార్డ్ లావాదేవీల కోసం సూపర్.మనీ యాప్ ద్వారా ‘స్కాన్ & పే’ లావాదేవీలపై 3 శాతం క్యాష్‌బ్యాక్ మరియు అన్ని ఇతర ఖర్చు విభాగాలలో 1 శాతం క్యాష్‌బ్యాక్‌ను ఈ కార్డ్ అందిస్తుంది, ఇది భారతదేశంలోని ఉత్తమ రుపే క్రెడిట్ కార్డ్‌లలో ఒకటిగా నిలిచింది. ఈ ఆఫర్ సూపర్.మనీ తమ కార్డ్‌లెస్, క్యుఆర్ –ఆధారిత క్రెడిట్ లావాదేవీ పరిష్కారాల ద్వారా సజావుగా మరియు యాక్సెస్ చేయగల చెల్లింపుల పద్ధతులకు నిబద్ధతను నొక్కి చెబుతుంది, ఇది తమ కస్టమర్లకు జీవితాంతం ఉచితం.

భారతదేశంలోని ప్రముఖ కార్డ్ జారీదారులలో ఒకటిగా యాక్సిస్ బ్యాంక్ యొక్క నైపుణ్యాన్ని మరియు డిజిటల్ చెల్లింపులు , ఉత్పత్తి ఆవిష్కరణలలో సూపర్.మనీ యొక్క బలమైన బహుళ–ఛానల్ ఉనికిని ఈ భాగస్వామ్యం మిళితం చేస్తుంది– వినియోగదారులకు ఏకీకృత అనుభవాన్ని సృష్టిస్తుంది.

## ముగిసిన కామ్రేడ్ కుమార్ అంత్యక్రియలు



**మధురవాడ, మే 22, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బుధవారం మరణించిన పాత మధురవాడ సిపిఐ శాఖ కార్యదర్శి కుడిపూడి అరుణ్ కుమార్ (55) అంత్యక్రియలు గురువారం పాతమధురవాడ స్మశాన వాటికలో క్రిస్టియన్ పద్దతిలో ముగిసాయి. కుమార్ మృత దేహంపై సిపిఐ నాయకులు జెండా కప్పి శర్ధాంజలి ఘట్టించారు. ఈ సందర్బంగా జరిగిన సంతాప సభలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు, జిల్లా కార్యదర్శి ఎస్ కె రెహమాన్ లు మాట్లాడుతూ 30 సంవత్సరాలు క్రిందట అమలాపురం నుండి ఆటో కార్మికుడుగా వచ్చి భార్య, కుమారుడు, కుమార్తెతో జీవిస్తూ పాత మధురవాడ అభివృద్ధికి, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం, గ్రామంలో పాఠశాల నిర్మాణం కోసం, స్మశాన వాటిక అభివృద్ధి కోసం, పేదలకు ఇళ్ల స్థలాలు, గ్రామంలో మౌలిక వసతులకోసం అనునిత్యం కృషి చేసిన కుమార్ మరణం పార్టీకి, కుటుంబానికి తీరనిలోటని, ఎవరికి ఆపద వచ్చినా పగలు, రాత్రి అనే తేడా లేకుండా సహాయం చేసే నిబద్దత గల కామ్రేడ్ అని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ, నాయకులు ఎం.డి. బేగం, కె మేఘూరావు, జి వేళంగినిరావు, టిడిపి నాయకుడు టి.నర్సి, ఆటో కార్మికులు, బంధువులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## నేడు 33/11కేవీ కాపులుప్పాడ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు నిమిత్తం విద్యుత్ అంతరాయం

**భీమునిపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** పోలాకి శ్రీనివాసురావు , ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి సూచనల మేరకు శుక్రవారం నాడు ఉదయం 08.00 నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు 33/11 కేవీ కాపులుప్పడ సబ్ స్టేషన్ మైంటెనెన్స్ పనులు నిమితం రామద్రి, మంగమారిపేట, తిమ్మాపురం, కాపులదిబ్బడిపాలెం, కె.నగరపాలెం, రెడ్డిలపాలెం, సోమన్నపాలెం, కలగ్రమం, గ్రే హౌండ్స్ తదితర ప్రాంతాలకు విద్యుత్ నిలుపుదల చేయబడునని ఎ.ఇ. తెలిపారు. ప్రజలు మాతో సహకరించాలని కోరారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి వద్ద అన్న సమరాధన



**భీమునిపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** చిట్టివలస గర్ల్స్ హై స్కూల్ వద్ద గల అభయ ఆంజనేయ స్వామి గుడి వద్ద ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నసమారాధన ను ప్రారంభించిన జీవీఎంసీ కోప్షన్ మెంబర్ కొప్పల ప్రభావతి రమేష్. ఈ కార్యక్రమం లో యూత్ ప్రెసిడెంట్ గరే సదానంద, ఎర్నింటి వెంకటరావు, దిండి వెంకటేష్, ఎర్నింటి సత్తిబాబు, సూరిబాబు, పేరయ్య, పందిరి నాని, నరవ రామారావు, తాటిపూడి అప్పలరాజు, కమిటీ సభ్యులు జగదీష్, వాసు, పెద్ద రాజు, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు



**కూర్మన్నపాలెం, మే 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87వ పరిధిలో గల కణితి కళింగ వీధిలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం, జలాభిషేకం మరియు నిమ్మకాయలు దండ గారెలు దండల తో మరియు తమలపాకులతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ,ప్రగడ శంకర్రావు, ప్రగడ శ్రీనివాస్, బొడ్డ గోవిందా,దుగ్గపు దానప్పలు , ప్రగడ వేణుబాబు,, కె.వి నారాయణ,, బి వెంకట సూరి,పూడి శ్రీనివాస్, బొడ్డ సన్యాసిరావు, ముద్దపు దామోదార్, బోండా గోవిందరాజులు, పి లీల ప్రసాద్,బడగల రాము, దాకా సత్తిబాబు, ప్రగడ అప్పలనాయుడు, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి



**ఆరిలోవ, మే 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు సింహాగిరి కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేకువ జాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు పంచామృత అభిషేక, విశేష సింధూరార్చన, నాగవల్లి దళ అర్చన వేదమంత్రాల మధ్య నిర్వహించారు. సాయంత్రం శ్రీరామ జానకి భజన బృందం సభ్యులు తో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, విఘ్నేశ్వర యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారికి బంగార హారం బహుకరణ



**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి నగరానికి చెందిన ఒక భక్తుడు బంగారు హారాన్ని బహుకరించారు. మధురవాడ వాస్తవ్యులు కె.శ్రీనివాసరావు తన తల్లి వనజాక్షి పేరున 41 గ్రాముల 830 మిల్లీ గ్రాములు హారాన్ని దేవస్థానం అధికారులకు అందజేశారు ఈ హారం విలువ 3.65 లక్షల రూపాయలని దాతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి చే ఆలయ సాంప్రదాయాల ప్రకారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శేష వస్త్రం ఆశీర్వచనం ప్రసాదం వారికి అధికారులు అందజేశారు.

## కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి




**ఆరిలోవ, మే 22, మేజర్‌న్యూస్:** విశాఖ జూపార్క్ కార్మికులతో జూ మెయిన్ రోడ్డు వద్ద స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల పై నిర్బంధం ఆపాలని, తొలగించిన కాంటాక్ట్ కార్మికులను విధులలోకి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్ సమ్మెకు మద్దతుగా నిరసన కార్యక్రమం సిఐటియు జూ కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించాం. సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి వెంకటరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడానికి అనేక కుట్రలు పన్నుతుందని తక్షణం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించకుండా, పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తి జరగకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రతో చేస్తూ నష్టాల్లో ఉందని పేరుతో స్టీల్ ప్లాంట్ అమ్మాలని చూస్తుంది. కాంటాక్ట్ కార్మికుల్ని వాయిదాల పద్ధతిలో తొలగించడం సరికాదని అన్నారు. ఇప్పటికే తొలగించిన కాంటాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని, స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలియం చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులు ఆపాలని గత మూడు రోజుల నుంచి సమ్మె జరుగుతుండగా ప్లాంట్ లోపల అన్ని సైట్ల లోను పోలీసులు పెట్టి సమ్మె విచ్ఛిన్నానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం సరికాదని అన్నారు. ఆరిలోవ సిఐటియు జోన్ కార్యదర్శి వి. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తక్షణం సమ్మె విచ్ఛిన్నం చేసే చర్యలు ఆపి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని లేనియెడల ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. స్టీల్ ప్లాంట్ సమ్మెకు సంఘీభావంగా సిఐటియు జూ కమిటీ నిరసన కార్యక్రమంలో విశాఖ జూ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు ఎన్.అప్పలరాజు, ఎన్. నరేష్, ఎచ్చెర్ల పైడిరాజు, పి. నర్సింగరావు, శోభారాణి జూ కార్మికులు 44 మంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ జోగి నాయుడును సత్కరించిన ఎమ్మెల్యే గంటా



**భీమునిపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావును గురువారం ఉదయం విశాఖపట్నం ఎంవీపీ కాలనీలో ఆయన స్వగృహంలో భీమిలి రూరల్ మండలం లక్ష్మీపురం మాజీ సర్పంచ్ కరుభుక్త జోగినాయుడు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు తాతినాయుడు, మజ్జివలస మాజీ ఎంపిటిసిలు మొకర పైడినాయుడు, కనకల వెంకటరావు, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ బమ్మిడి బంగారు నాయుడు, లక్ష్మీపురం గ్రామపంచాయతీలో గల వివిధ సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అన్ని అభివృద్ధి పనులుకు ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మీపురం సర్పంచిగా కరుభుక్త జోగినాయుడు 15 సంవత్సరాలు పరిపాలిస్తూ ప్రస్తుతం 75 సంవత్సరాలు వయసులో కూడా గ్రామాభివృద్ధి పై నిరంతరం పని చేస్తున్న మాజీ సర్పంచ్ కరుభక్త జోగి నాయుడును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శాలువతో సత్కరించి అభినందించారు.

## 3 వ రోజుకు చేరుకున్న కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె



**గాజువాక, మే 22, మేజర్‌న్యూస్:** విధుల నుంచి తొలగించిన ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం చేపట్టిన కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె గురువారం కు 3 వ రోజుకు చేరుకుంది. విశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను తగ్గించాలనే నెపం తో సుమారు రెండు వేల మందినీ దశల వారీగా తొలగించిందని స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( సి. ఐ.టి యూ) ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ ఆరోపించారు . ఉద్యోగ భద్రత , తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సమ్మెకు పిలుపు నిచ్చామని తెలిపారు . ఈ సమ్మెలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు . ఉక్కు సమ్మెకు మద్దతు గా , తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కూర్మ న్న పాలెం లోని ఉక్కు దీక్షా శిబిరం లో ఆమరణ దీక్ష చేపడితే బుధవారం రాత్రి షర్మిలా రెడ్డి దీక్ష ను పోలీసులు భగ్నం చేయడం సరైంది కాదన్నారు. ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకునే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేసారు

## జగనన్న ఇంటి స్థలం వివాదంలో చాకుతో సూరిబాబు పై దాడి

**ఆనందపురం, మే 22, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగిన తగాదాల్లో లోడగలవానిపాలెం పంచాయితీ నేళ్తేరు గ్రామంలో జగనన్న ఇండ్ల స్థలం విషయంలో కుటుంబ సభ్యుల మధ్య వివాదం చోటుచేసుకుంది. పోరా ఆదిలక్ష్మి లక్ష్మణ్ రావు 20 సంవత్సరాల క్రితం వివాహం ఒక కొడుకు ఉన్నారు , కొన్నాళ్ల తర్వాత పెద్దల సమక్షంలో విడిపోయారు . అయితే లక్ష్మణరావు ఏలూరులో సాగిస్తున్నారు. అమ్మతో కార్తీక్ ఇంకో భార్య తో సూరిబాబు ఉంటున్నారు. అయితే ఈ క్రమంలో ఆదిలక్ష్మి కి ప్రభుత్వ ఇల్లు రావడంతో దానికి కార్తీక్,(16) అడిగాడు. తండ్రికి చెప్పగా తండ్రి కూడా కార్తీక్ సపోర్ట్ చేశాడు. ఏలూరులో పుట్టిన కొడుకు మణికంఠ, లక్షణరావులు, నేలతేరు వచ్చి అన్నదమ్ములతో దగ్గరికి పిలిపించి గొడవలు పడ్డారు. అయితే చాకుతో మణికంఠ పొట్ట పైన దాడి చేశాడు . మణికంఠ తో పాటు ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు చెబుతున్నారు. బోర సూరిబాబు( 29) పొట్ట భాగంలో కత్తిపోట్లు, దాడి జరిగిన తర్వాత మణికంఠ పరారీ లో ఉన్నాడు ప్రస్తుతం ముగ్గురు నిందితులు పరారీలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడని నిందితుల కోసం రెండు బృందాలుగా గాలిస్తున్నామని ఈ కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతా వాసునాయుడు తెలిపారు.

## డిప్యూటీ మేయర్ కు ఉమా అభినందనలు



**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన దల్లి గోవిందరెడ్డిని మాజీ కార్పొరేటర్, దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు బోధిలపాటి ఉమా అభినందించారు. గురువారం నూతన డిప్యూటీ మేయర్ కు సాలువ కప్పి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమా తో పాటు 38వ వార్డు జనసేన నాయకులు ధర్మవరపు చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మాయాజాలం... గందరగోళం గా కోడూరు భూముల బాగోతం

### - నష్టపోయిన రైతులు
### - రెవెన్యూ ఇంటిదొంగపై చర్యలు ఏవీ ?




**(సూర్య ప్రధానప్రతినిధి, విశాఖపట్నం)** :ఎపుడైనా ఎక్కడైనా భూముల సంక్షోభం నెలకొంది అంటే ఖచ్చితంగా అందులో రెవెన్యూ అధికారుల హస్తం ఉన్నట్లే. అనకాపల్లి మండలం, కోడూరు భూముల వ్యవహారంలో కూడా రెవెన్యూ అధికారుల పాత్ర చిన్నదేమీ కాదు. గత కొన్ని రోజులుగా కోడూరు భూముల వ్యవహారం చర్చ జోరుగా జరుగుతోంది. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం డిప్యూటీ తహశీల్దార్ వైఖరే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు రాజకీయ నాయకులకు మేలు చేయాలని సంక్షోభం సృష్టించింది ఈయనే. దీంతో రైతులు హైకోర్టు ను ఆశ్రయించడంతో దిగి వచ్చి వారికి న్యాయంగా దక్కాల్సిన పరిహారం అందచేస్తామని రాతపూర్వకంగా అధికారులు ఒప్పందం చేసుకోవడంతో రైతులు కోర్టు కేసును ఉపసంహరించుకున్నారు. వివరాల్లోకి వెళితే....కోడూరు సర్వే నెంబర్ 20 పూర్తి విస్తీర్ణం ఎ.39.38 సెంట్లు.సాగు విస్తీర్ణం ఎ 37.59సెంట్లు. 9 ఫ్యామిలీలు మొత్తం 31 రైతులు. సుమారు 40 సంవత్సరాలనుండి జీడీ, జీడిమామిడి, నీలగిరి తోటలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు.2015 లో ఎ పి ఐ ఐ సి వారికి రెవిన్యూ వారు భూసేకరణ చేపట్టారు. సర్వే నెంబర్ 20 కి నష్ట పరిహారం ఎగొట్టడానికి ప్రయత్నించారు.రైతులు నష్టపరిహారం కోసం పలుమార్లు ధర్నాలు చేయగా 2016 లో కలెక్టర్ యువరాజు స్పందించి,ఎ పి ఐ ఐ సి కి భూ సేకరణ నిమిత్తం సర్వే చేయించి, లబ్దిదారుల జాబితా తయారు చేయించారు. 2016 లో 5సంవత్సరాల కేటగిరి లో 50% నష్ట పరిహారం ఇస్తామని ప్రొసీడింగ్ ద్వారా హామీ ఇచ్చారు. కానీ జరగలేదు. 2018 లో 571 జి వో ప్రకారం 100% నష్ట పరిహారం కోసం హైకోర్టు ను ఆశ్రయించారు. హైకోర్ట్ లో కేసు పెండింగ్ లో ఉండగా 2023 లో ఎ పి ఐ ఐ సి క్యాంపు ఆఫీస్ కి కొంత భూమిని కేటాయిస్తూ రెవిన్యూ వారు ఆక్రమించడానికి ప్రయత్నించగా రైతులు అడ్డుకొన్నారు. అప్పటి కలెక్టర్ పఠాన్ శెట్టి, ఆర్.డీ.వో చిన్ని కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ శ్రీరామ్మూర్తి రైతులతో సంప్రదింపులు జరిపారు. హైకోర్ట్ లో కేసు విత్ డ్రా చేసుకొంటే మూడు నెలల్లో 571 జి వో ప్రకారం 100% నష్ట పరిహారం ఇప్పిస్తానని నమ్మించారు. అంతేకాకుండా స్వయంగా డిప్యూటీ తహశీల్దార్ శ్రీరాముర్తి హై కోర్ట్ కు రైతులను తీసుకువెళ్లి కేసు విత్ డ్రా చేయించారు. కానీ ఇచ్చిన హామీ మేరకు పరిహారం అందచేయలేదు. తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తునే ఉన్నారు. డిప్యూటీ తహశీల్దార్ శ్రీరాముర్తి రైతులు, గ్రామస్తులుతో గ్రామ సభలు కూడా నిర్వహించారు. అనేక సాకులు చెబుతూ 2023 ఆఖరి వరకు కాలయాపన చేసారు. 2024 ఎలక్షన్స్ రావడంతో వాయిదా పడింది. 2024 లో ప్రస్తుత కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు స్వయంగా సైట్ విజిట్ చేసి, మండల సర్వే టీమ్, ఆర్టికల్చర్ %ఢ% ఫారెస్ట్ టీమ్ లతో రీ సర్వే చేయించి 37 ఎకరాలలో 7ఎకరాలు తగ్గించి, సర్వే అనంతరం ఆర్. డి. ఓ., తహసీల్దార్ మండల సర్వేయర్ రెవిన్యూ సిబ్బంది తో గ్రామ సభ నిర్వహించి, ఎట్టకేలకు ఒక ఎకరా కి మార్కెట్ రేటుకి 50% ప్రకారం 20లక్షలు మాత్రమే ఇచ్చారు. తగ్గించిన 7 ఎకరాలుకు 100% నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు వాపోతున్నారు.. విచిత్రం ఏమిటంటే 2009 లో సాగులో ఉన్న రైతులను బలవంతంగా బయటకు గెంటివేయాలని అధికారులు ప్రయత్నిస్తే ఈ రైతులుకు మీడియా అండగా నిలిచింది. ఇపుడు అధికారులు మీడియా కు తప్పుడు సమాచారం ఇవ్వడమే కాకుండా కొందరు రాజకీయ నాయకులకు కూడా తప్పుదోవ పట్టిస్తున్నారు. బినామీ రైతులకు పరిహారం అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇందులో నిజాలు పరిశీలిస్తే.... రెండు దశాబ్దాల క్రితమే రైతుల పేర్లు సాగుదారులుగా రెవెన్యూ రికార్డులలో ఉన్నాయి. ఈ సాగుదారులు తమ భూములను కుమారులు, కుమార్తెలు పంచి వారి పేర్లు మాత్రమే పరిహారం కు సంబంధించిన రికార్డులలో యాడ్ చేసారు. ఇవే పేర్లు తో వీరంతా హైకోర్టు ను కూడా ఆశ్రయించారు. రెవిన్యూ సిబ్బంది పలుమార్లు గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసారు. గ్రామస్తుల సమక్షంలో జాబితా తయారు చేసారు. అనంతరం మరి బినామీ పేర్లు అంటూ ప్రచారం ఎవరు సాగిస్తున్నారు ? ముందు వెనుక చూసుకో కుండా జిల్లా యంత్రాంగం పరిహారం చెల్లించి ందా ? వందశాతం పరిహారం పొందాల్సిన రైతులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 50 శాతం పరిహారం తో సరిపెట్టుకున్నారు. సుమారు 7 ఎకరాలకు పరిహారం లేకుండా పోయింది. ఈ నష్టాలకు కారకులు ఎవరు ? రాజకీయ పార్టీలను, నాయకులను తప్పుదోవ పట్టిస్తున్న రెవెన్యూ ఇంటిదొంగపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## తిరంగా ర్యాలీ లో జాతీయ జెండా పట్టుకొని పాల్గొన్న నగర మేయర్ పీలా

**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** పహల్గాం లో ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలు తెగించి పోరాడిన సైనికులు నిర్వహిస్తున్న ఈ తిరంగ యాత్ర మన దేశభక్తిని ప్రతిధ్వనిస్తోందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ఆధ్వర్యంలో ఐదువేల మందితో సైనికులకు మద్దతుగా అనకాపల్లి పట్నంలో సన్ క్యాస్టల్ సెంటర్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు నిర్వహించిన తిరంగా యాత్రలో రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర , శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, కె ఎస్ ఎన్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమారు, అనకాపల్లి ఇంచార్జ్ గోవింద సత్యనారాయణ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మన జాతీయ జెండా మన త్యాగాల చరిత్రను, మన ఐక్యతను గుర్తు చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రేరణతో, ప్రతి పౌరుడి గుండెల్లో దేశభక్తి పెరిగిందని, మన పయనం దేశం కోసమే అన్నారు. ఉగ్రవాదులను గడగడలాడించిన మన సైనికులు అలుపెరగని పోరాటం చేశారని వారి త్యాగం ఎనలేనిదని కొనియాడారు. మన సైనికుల మనోధైర్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున నగర ప్రజలు పాల్గొని భారత దేశ సైనికులకు మద్దతుగా నిలిచారు.



## స్త్రీనిధి రుణాల లక్ష్యాలను అధిగమించాలి

**జిల్లా స్త్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కామరాజు**



**గరుగుబిల్లి, మే 22,మేజర్ న్యూస్:** మహిళా సంఘాల సభ్యులు ఆర్థి కంగా మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో స్త్రీనిధి ద్వారా మంజూరు చేస్తున్న రుణాల లక్ష్యాలను సిబ్బంది అధిగమించాలని పార్వతీపురం మన్యం జిల్లా శ్రీనిధి అసిస్టెంట్ జన రల్ మేనేజర్ పి కామరాజు వెలుగు సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. మండ ల కేంద్రంలోని వెలుగు కార్యాలయం లో గురువారం స్త్రీ నిధి రుణాలు పంపిణీకి సంబంధించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈసంద ర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్త్రీనిధి రుణాల మం జూరులో మండల వెలుగు ఏపీఎం పెదరెడ్ల అప్పలనాయుడు ఆధ్వర్యం లో క్లస్టర్ కోఆర్డినేటర్లు ప్రత్యేక శ్రద్ధ కనబరచడం పట్ల ఏజీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం స్త్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కామ రాజు మాట్లాడుతూ గరుగుబిల్లి మండలానికి సంబంధించి తొమ్మిది కోట్ల 84 లక్షల రూపాయల మేర 985 మంది మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాలు మంజూ రు చేయాలన్నారు.అయితే ఇప్పటికే కోటి 80 లక్షల రూపాయల మేర స్త్రీ నిధి రుణాలను మహిళా సంఘాల సభ్యులకు అందజేయడం జరిగిం దని వెలుగు ఎపిఎం అప్పలనాయు డు ఏజీఎంకు తెలియజేశారు.మహి ళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెంద డంతో పాటు తిరిగి సకాలంలో చెల్లిం చాలని కోరారు.అదేవిధంగా మహి ళా సంఘాల సభ్యులు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభు త్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంద న్నారు ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యుల జీవన ప్రమాణా లను మరింత మెరుగుపరిచేందుకు పెద్ద ఎత్తున స్త్రీ నిధి రుణాలను మంజూరు చేయడం జరుగుతుంద న్నారు.ఇంతవరకు మహిళా సంఘా ల సభ్యులకు స్త్రీ నిధి ద్వారా 50వేల రూపాయలు మేర రుణాలు మంజూ రు చేయడం జరిగేదని అయితే ప్రస్తుతం లక్ష రూపాయల వరకు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు.ఈసమావేశంలో వెలుగు ఏపిఎం అప్పలనాయుడు, క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతి రావు,బొంగు రామినాయుడు,వి లక్ష్మణరావు, టి చంద్రమోహన్, కార్యాలయ సిబ్బంది కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి,తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరానికి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరు



**గరుగుబిల్లి, మే 22, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధా లయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞానశిబిరం కొనసాగుతోంది. ఈకార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అదేవిధంగా క్రీడా పోటీల్లో భాగంగా చదరంగం క్యారం బోర్డు తదితర ఆటల పోటీలను నిర్వహిం చామని శాఖా గ్రంధాల యం నిర్వాహకులు నల్ల మధు సూదనరావు తెలిపారు.అదేవిధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈవేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఈకార్యక్రమములో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొ న్నారు.

## తూర్పు నియోజకవర్గం పార్టీ క్యాడర్,నాయకులు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ



**అక్కయ్యపాలెం, మే 22, మేజర్న్యూస్:** విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ క్యాడర్ ,నాయకులుతో ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వైస్సార్సీపీ విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త గా నియమితులైన మొల్లి అప్పారావు కి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు ,శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వరుదు కళ్యాణి ,ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబుగారు,గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ , రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయాల కార్యదర్శులతో సమావేశం



**పాతపట్నం, మే 22, మేజర్న్యూస్:** పాతపట్నం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నాడు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వర్షాకాలం మొదలవుతున్నందున గ్రామాల్లో పారిశుధ్యం చేయాలని,దోమలు పెరగ కుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు మలేరియా అధికారీ ఎస్. శ్రీనివాస రావు, వై. కె. శ్రీనివాస రావు, సబ్ యూనిట్ అధికారి, కె. పూర్ణిమ మెడికల్ అధికారి, గంగువాడ, లింగ మూర్తి, ఎంపీహెచ్ఈఓ బైదలా పురం, బి.సింహా చలం, ఎం టి ఎస్, జి మల్లేశ్వర రావు హెల్త్ అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులు హాజరయ్యారు. మండలంలో అన్ని సచివాలయా ల్లో ప్రస్తుతం జరుగు తున్న సర్వేలు అన్ని కూడా పూర్తి చేయాలని ఆదేశించారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**నందిగాం, మే 22, మేజర్న్యూస్:** నందిగాం, నరేంద్రాపురం, కొండ పేట, పెంటురు,తామరాపల్లి, వాళ్ల భారాయుడుపాడు, భరణికం ,శైలాడ, తదితర గ్రామాలలో ఉన్న హనుమాన్ దేవాలయాల వద్ద గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. మొజ్జువాడలో అభయాం జనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు తిరు స్వామి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి వారికి తమల పాకుల అర్చన, సింధూరార్చన వంటి విశేష పూజ లు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి



తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాత సమాధానం కార్యక్రమం నిర్వహించారు.


## నవధాన్యాలు సాగుతో నేల సారవంతం



**ఆనందపురం, మే 22, మేజర్న్యూస్:** నవధాన్యాలు సాగుతో నేల సారవంతంగా తయారవ్వడానికి దోహదపడుతుందని ప్రకృతి వ్యవసాయ హెచ్ ఆర్ శ్రీనివాస చక్రవర్తి పేర్కొన్నారు. గురువారం తర్లువాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులకు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులందరూ నవధాన్యాల సాగు చేయాలని, తద్వారా నేల ఆరోగ్యంతో పాటుగా ప్రధాన పంటలకు పలు లాభాలు వున్నాయని తెలియజేశారు. ఎనీ టైం మనీ ఏ-గ్రేడ్స్ మోడల్స్ వలను రైతులు ఏ విధంగా ఆదాయం సాధించవచ్చు అనే అంశాలను చార్ట్ రూపంలో చూపించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులకు పి ఎమ్ డి ఎస్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల ఎంఎంటిఎల్ రామారావు మాట్లాడుతూ రైతులకు ఏటిఎం ఏ గ్రేడ్ మోడల్స్ వేయడం లో నిత్యం ట్రైనింగ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తర్లువాడ యూనిట్ ఇంచార్జ్ పైడిరాజు , తర్లువాడ ఐ సి ఆర్ పి మజ్జి కృష్ణవేణి. రైతులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**: రీజనల్ హెడ్ ఆర్.నరసింహా కుమార్**




**పద్మనాభం, మే 22, మేజర్న్యూస్:** విశాఖ రీజియన్ పరిధిలో గల వివిధ శాఖల ద్వారా యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సకాలంలో సద్వినియోగం చేసుకుని ఆర్థిక పురోభివృద్ధి చెందాలని విశాఖ యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఆర్.నరసింహా కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మహిళా సమైక్య వెలుగు భవన ఆవరణలో పద్మనాభం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ అమలు చేస్తున్న వివిధ రకాల రుణాలు వాటి వినియోగంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రీజనల్ మేనేజర్ నరసింహకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన సన్నా చిన్న కారు రైతులకు క్రాప్ రుణాలతో పాటు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తము బంగారు ఆభరణాలపై కూడా రుణాలు మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు.అలాగే డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాల సభ్యులకు విరివిగా రుణాలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.వివిధ పథకాల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులందరూ సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంకులకు సహకరించాలని ఆయన కోరారు.అలాగే ప్రభుత్వ సూచనల మేరకు బీసీ,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కూడా రాయితీ రుణాలు మంజూరుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు.అలాగే భారీ చిన్న తరహా పరిశ్రమలు కూడా అర్హులైన వారికి రుణాల మంజూరుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో యూనియన్ బ్యాంక్ ద్వారా రీజనల్ పరిధిలో 1000 కోట్లుతో వ్యాపారం లావాదేవులు చేసేందుకు ఆర్థిక ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు.ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సత్యం నాయుడు,స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు,మాజీ ఎంపీపీ కాళ్ళ నగేష్ కుమార్ ,స్థానిక యూనియన్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్,యూనియన్ బ్యాంక్ సిబ్బంది మండల వ్యవసాయ అధికారి ఎం వి చల%శీ%. మండల పశువైద్యాధికారి మహేష్ కుమార్ వెలుగు ఏపీఓ సాయి రమేష్. వివిధ గ్రామాలకు చెందిన సన్న చిన్నకారు రైతులు,డ్వాక్రా గ్రూప్ మహిళ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జీవితమే ఒక వ్యక్తిత్వ వికాసం

**- ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దువ్వాడ శ్రీధర్**

**- పలాస లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**

**పలాస, మే 22, మేజర్‌న్యూస్:** హనుమంతుడి జీవితమే ఒక వ్యక్తిత్వ వికాసం అని,ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరు భక్తి భావతో మెలగాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, నిత్య అన్నదాన,పలాస పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ (బాబా) అన్నారు.గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా పలస లో వెలసిఉన్న హనుమాన్ విగ్రహానికి దువ్వాడ శ్రీధర్ (బాబా)ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటంకాలను ఎలా ఎదుర్కోవాలన్న విషయాన్ని



హనుమ దగ్గర నేర్చుకోవాలని, అంతిమ విజయానికి ఉపయోగ పడుతుందనుకుంటే,కార్యసాధన లో అవసరమైతే చొరవ తీసుకొని స్వతంత్ర నిర్ణయాలను కూడా తీసుకోగలిగే వ్యక్తిత్వం ఆంజనేయుడిని చూసి నేర్చుకోవాలి అన్నారు.భయపడుతూ ఉండిపోతే ఏ కార్యం కూడా సాధ్యం కాదని,సముద్ర తీరానికి చేరుకున్నప్పుడు హనుమంతుడి ప్రవర్తన చూసి వినయం అంటే ఏమిటో,అన్నీ ఉన్నా ఒదిగి ఉండడం అంటే నేర్చుకోవాలని,కష్టాల్లో ఉన్న వాళ్లను ఓదార్చడం ఇది ఒక గొప్ప కళ అని అన్నారు.ఆంజనేయుడిని ఎక్కువగా పూజించడానికి ముఖ్య కారణాల్లో.నిజాయితీ,మానవత్వం,బలం,జ్ఞానం,నిజమైన పారవశ్యమన్నారు. శ్రీరాముడు తనకు ఇచ్చిన బాధ్యత నెరవేర్చడానికి హనుమంతుడు ఎన్ని కష్టాలనైనా ఓర్పుతో ఎదుర్కొనే గొప్ప లక్షణం కలిగి ఉన్నారని..ఇది హనుమంతుడు నుంచి యువతరం నేర్చుకోవలసిన గొప్ప విషయం అని దువ్వాడ శ్రీధర్(బాబా)స్పష్టం చేశారు. అంబటి ఆనంద్, రామారావు, వినోద్, సునీల్,రాజారావు,బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మండల్ లెవెల్ మీటింగ్



**పాతపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ విభాగం లో భాగంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల్ లెవల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.డీపీఎం క్యాడర్స్ యొక్క పనితీరు సొంత పొలాల వివరాలు పిఎండీఎస్ టార్గెట్స్ అచీవ్మెంట్స్ అని తెలుసుకుని రైతులకు ప్రకృతి వ్యవసాయాన్ని మరింత దగ్గర చేయాలని ప్రతి రైతు కూడా నవధాన్యాల సాగు పద్ధతి పాటించాలని ఈ పద్ధతి పాటించడం వలన కలిగిన ప్రయోజనాలను అన్ని వివరించి చెప్పడం జరిగింది.. ప్రతి క్యాడర్ కూడా కనీసం 25 వేల రూపాయలు సంపాదించేలా ప్రణాళిక చేసుకోవాలని ఈ ప్రకృతి వ్యవసాయం మరింత ముందుకు సాగాలి అంటే పశు సంపద అనేది చాలా అవసరం ఉంది కావున ప్రతి రైతు దగ్గర కూడా పశు సంపద పెంచడానికి ప్రణాళిక చేసుకోమని చెప్పడం జరిగింది, ఖరీఫ్ కాలానికి అవసరమైన వనరులు అన్ని ఎన్పిఎం షాప్ లో అందుబాటులో ఉండేలా చూడాలని క్యాడర్స్ కి పిలుపునిచ్చారు.. మండలంలో ప్రకృతి వ్యవసాయం మరింత ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రణాళిక చేసుకొని మండలంలో పంటల వారీగా దిగుబడిలో పెంచాలని, భూమి సారాన్ని పెంచాలని చెప్పడం జరిగింది, పిఎండిఎస్ వలన అనేక రకమైనటువంటి ప్రయోజనాలు ఉన్నాయి వాటిని రైతులకు తెలియజేసి అందరూ కూడా ఇ నవధాన్యాలు సాగు కార్యక్రమంలో పాల భాగస్తులు అయ్యేలా చేయాలని క్యాడర్స్ కి సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంఎంటిఎల్ సువర్ణ రాజు, ఎన్ ఫ్ ఎ ముసలయ్య , ఏం.టి సంజీవరావు,మెంటర్ మీనాక్షి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** విశాఖ పాత నగరం వన్ టౌన్ లక్ష్మీ టాకీస్ జంక్షన్ వద్ద కొలువుదీరిన శ్రీ విజయ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారికి తైలాభిషేకం విశేష పంచామృతా భిషేకాలు నిర్వహించారు. అలాగే సింధూర పూజ తో పాటు ప్రత్యేక పూజలు శాస్త్రోత్తముగా జరిపారు. మధ్యాహ్నము 3000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు ఇల్లా రాజు అన్ని ఏర్పాట్లు చేశారు. **స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు :**విజయ ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ రమణ మూర్తి, తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్ చార్జ్ సీతం రాజు సుధాకర్, 35 వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహాచారి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలయ వ్యవస్థాపకులు ఇల్ల రాజును అభినందించారు.

## “మన ఊరు - మాటా మంతి” లో ఉప ముఖ్యమంత్రి

**- రావివలస గ్రామ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు**

**- 14 సిసి రోడ్లు, 4 కాలువలు, ఒక దోబీఘాట్, ఒక బస్ షెల్టర్, ఒక స్కూల్ కాంపౌండ్**

**- రెండు స్మశాన వాటిల్లో సదుపాయాలు, చెరువు డీ సిల్టింగ్, తదితర వాటిని మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు**

**- గ్రామాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నవారు గ్రామాభివృద్ధికి**

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, అటవీశాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వెల్లడి**

**టెక్కలి, మే 22, మేజర్‌న్యూస్:** రావివలస గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ 15 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొందామని రావివలస గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. టెక్కలి నియోజకవర్గంలో “మన ఊరు - మాటా మంతి” కార్యక్రమం టెక్కలి మండలం రావివలస గ్రామానికి సంబంధించిన ప్రజలతో భవానీ సినిమా థియేటర్‌లో వర్చ్యువల్ ద్వారా ముఖాముఖి కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. సినిమా థియేటర్ సినిమాలు వినోదాలకే కాదు సామాజిక బాధ్యతను ఉపయోగపడటం సంతోషంగా ఉందన్నారు. “మన ఊరు - మాటా మంతి” కార్యక్రమం వెనుక ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వం నిధులు ఖర్చు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే కాదు.. ప్రజలందరికీ భాగస్వామ్యం, ఐక్యత చాలా అవసరమన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భవానీ సినిమా థియేటర్‌లో వెండితెర ద్వారా ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుని, అక్కడికక్కడే రూ.15 కోట్లుతో పరిష్కారానికి ఆదేశాలు జారీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ఉమ్మడి ఆస్తులు కాపాడటంలోను, పాఠశాల ఆవరణలో ఆకతాయిలు చేసే పనులను ప్రజలంతా ఏకమై తిరిగి స్కూల్ ను చూడాలంటేనే భయపడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. వర్షాకాలంలో నీరు వృదాగా పోకుండా ప్రతీ ఇంటి వద్ద ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని, ఇంకుడు గుంతలు వలన భూ గర్భ జలాలు పెరిగి భావితరాలకు, త్రాగు, సాగుకు ఉపయోగపడతాయన్నారు. గ్రామాల్లో నాటే మొక్కలు మనమే సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలను సంరక్షించుకొని సుందర వనాలుగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పిల్లలు సెల్ ఫోన్ లకు అలవాటు పడకుండా వారు ఆడుకొనేటట్లు ప్రభుత్వ ఖాళీ స్థలాలను బాగుచేసి ఆట స్థలాలుగా మారిస్తే వారు ఫిట్ నెస్ పెంచుకోవచ్చని చెప్పారు. ఆడబిడ్డలకు గ్రామ సమాజం రక్షణ కవచంలా నిలడాలన్నారు. గ్రామాల నుండి ఉన్నత స్థాయికి చేరుకున్న వారు తమ గ్రామాలను మరచిపోకుండా గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. పలువురు గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు 15 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఒక వినూత్నమైన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. వినూత్న కార్యక్రమంలో భాగస్వామ్యలైన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గత కొన్నేళ్లుగా కేంద్రంలోను, రాష్ట్రంలోను పరిపాలన చేసిన ప్రభుత్వం అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత గ్రామాల్లో కొంత వరకు మౌలిక సదు కల్పించామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ ను ఉపయోగించుకొని దాదాపు 15 లేదా 20 పనులను అనుసంధానం చేసి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి గ్రామానికి అవసరమైన పనులు గ్రామస్తులే నిర్వహించుకొనే వీలుకల్పించినట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి గిరిజన గ్రామాలైన దృష్టి సారించి బహ్మాండమైన తారు రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రిని ఒక పౌరునిగా అభినందించినట్లు తెలిపారు. ఒక అడుగు ముందుకు వేసి “మన ఊరు - మాటా మంతి” ఒక వినూత్న కార్యక్రమని, శ్రీకాకుళం జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి నియోజకవర్గంలో నిర్వహించడం సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజన్నారు. పాఠశాల వద్ద కాంపౌండ్ వాల్ నిర్మిస్తే బాగుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఉపాధి హామీ నిదులు మంజూరు చేసినట్లు మంత్రి వివరించారు.

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఈ విషయం పై మాట్లాడాలని ఉప ముఖ్యమంత్రి చెప్పగా కలెక్టర్ మాట్లాడుతూ కాలువలు లేకుండా లే అవుట్ లకు అనుమతులు ఇవ్వరాదని, రహదారి సింగిల్ లైన్ లో ఉందని దానిని డబుల్ రోడ్ గా వేయొచ్చని, దీనిపై సర్వే చేస్తామన్నారు. ఈ రోడ్డు ఉపాధి హామీ కింద వేయొచ్చని 3 కోట్ల



రూపాయలు ఖర్చవుతుందని చెప్పారు. బరియల్ గ్రౌండ్ కు రహదారి ఉపాధి హామీ పథకం ద్వారా వేయొచ్చని చెప్పారు. గ్రామంలో అంతర్గత రహదారులు, కాలువలు వేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తే వర్షం నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల్లో ఉండి భూ గర్భ జలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సామూహిక ఇంకుడు గుంతలు నిర్మిస్తే వర్షం నీరు నేరుగా ఇంకుడు గుంతల్లోకి చేరుతుందని చెప్పారు. పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ రావివలస పంచాయతీ గూర్చి ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. రావివలస గ్రామానికి సంబంధించిన ఏ సమస్య పైనైనా అడగవచ్చని చెప్పారు. మీ సమస్యలను ఉప ముఖ్యమంత్రి కి తెలియజేస్తే తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారని పేర్కొన్నారు. రావివలస కార్యదర్శి రవి కుమార్ పంచాయతీకి సంబంధించిన సమాచారాన్ని ఉప ముఖ్యమంత్రికి వివరించారు.జిల్లా కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా అధికారులు, ఈ కార్యక్రమంలో టెక్కలి నుండి ఆర్డీఓ కృష్ణమూర్తి, తహసీల్దార్, ఎంపిడిఓ, రావివలస గ్రామ ప్రజలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.